## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను నమకూర్చుగాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ


بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
**Qadian**

www.akhbarbadr.in

సంపుటి: **10**
సంచిక : **31-32**
వార్షిక చందా 600/-రూ॥

**31 జులై - 07 ఆగష్టు 2025 క్రీ, శ. 31 వఫా - 07 జహూర్ 1404 హి, శ.**
**05 -12 సఫర్ 1447 హి,ఖ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

هُوَ الَّذِيْ جَعَلَ لَكُمُ الَّيْلَ
لِتَسْكُنُوْا فِيْهِ وَالنَّهَارَ مُبْصِرًا ؕ
اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّسْمَعُوْنَ

(سورۃ یونس، آیت68)

**అనువాదం:** మీరు విశ్రాంతి పొందుటకు రాత్రిని చేసినవాడే అతడు. పగులును ప్రకాశింప జేయునట్టిది చేసెను. (మాటలు) విను వారి కొరకు దీనిలో నిశ్చయముగా వలు సంకేతములు ఉన్నవి.

**(యూనూస్: 68)**

**ఏ వ్యక్తి అయినా తన దుర్గుణాలను వీడాలని భావించినచో అతడు స్వఛ్ఛమైన మనస్సుతో, సంకల్ప సిద్ధితో పశ్చాత్తాపము చేయడం అనివార్య మవుతుంది.**

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

### పశ్చాత్తాపమునకు మూడు నిబంధనలు:-

పశ్చాత్తాపము వాస్తవానికి సద్గుణాల సాధనకు ముఖ్య కారకం మరియు తోడ్పడు వస్తువు లాంటిది. మానవున్ని ఇది పరిపూర్ణుడిని చేస్తుంది. అనగా ఏ వ్యక్తి అయినా తన దుర్గుణాలను వీడాలని భావించినచో అతడు స్వఛ్ఛమైన మనస్సుతో, సంకల్ప సిద్ధితో పశ్చాత్తాపము చేయడం అనివార్య మవుతుంది. కావున ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, పశ్చాత్తాపమునకు మూడు నిబంధనలు గలవు. ఈ నిబంధనలను పూర్తి చేయకుండా తౌబతున్నసూహ్ అనబడే స్వఛ్ఛమైన పశ్చాత్తాపము పోందలేరు.

ఆ మూడు నిబంధనలలో మొదటి నిబంధన ఇలా గలదు. దీనినే అరబి భాషలో ఇఖ్లాహ్ అంటారు. అనగా దుర్మార్గములను ప్రోత్సహించునట్టి దుర్గుణాలను వదిలివేయడం. వాస్తవమేమనగా, ఆలోచనలు అధిక ప్రభావంను చూపుతాయి. ఎందుకనగా ఏ పనినైన ప్రారంభించుటకు ముందు ఒక ఊహాజనిక చిత్రము ఊహించుకోవడం జరుగుతుంది. కావున పశ్చాత్తాపము కొరకు మొదటి నిబంధన దుర్మార్గములను ప్రోత్సహించునట్టి దుర్గుణాలను వదిలి వేయడమే అవుతుంది. ఉదా॥ ఒక వ్యక్తికి ఒక మహిళతో అక్రమ సంబంధము ఉన్నచో అట్టి సంబంధము నుండి పశ్చాత్తాపము చేసుకొనుటకు ముందు ఆ మహిళను అందహీనముగా తప్పక ఊహించుకోవలెను. ఆమే చెడు లక్షణాలన్నింటిని మనస్సులో గుర్తుచేసుకోవాలి. ఇలా ఎందుకు చేయాలనగా, నేను ఇంతకు ముందు తెల్పినట్లుగా ఊహాజనిక ప్రభావం చాలా బలంగా ఉంటుంది. ఊహాజనికత వలన మానవులను కోతులు, పందుల రూపంలో చూడగల సామర్థ్యంను సూఫీలు కల్గి ఉంటారని నేను సూఫీల ప్రస్తావనలో చదివాను. మొత్తానికి ప్రతి వ్యక్తి తాను ఊహించుకున్న విధముగానే పరివర్తనం చెందుతాడు. కావున దుర్మార్గ స్వభావాలకు కారణమగునట్టి ఆలోచనలు రాకుండా పూర్తిగా చూసుకోవాలి. ఇదే మొదటి నిబంధన.

రెండవ నిబంధన విచారణ: అనగా అవమానమును, సిగ్గును వ్యక్త పర్చడం. మానవునిలో ఉన్నటువంటి వివేకత అతడు ఏదేని చెడు పని తలపెట్టినప్పుడు అది చెడు అని తప్పక హెచ్చరిస్తుంది. కాని దుర్మార్గుడైన మానవుడు దాని హెచ్చరికలను పట్టించుకోడు. అందుకే తప్పుడుపని లేదా పాపపు పని చేసినప్పుడు సిగ్గును వ్యక్త పరుస్తూ అవమానముగా భావించవలెను. ఆపై ఈ ఆనందములన్నియు తాత్కాలికమైనవే అని, కొన్ని రోజులకే పరిమితమైనవని గుర్తుంచుకోవలెను. పైగా ఇలాంటి పనులలో ప్రతి సారి వాటి మాధుర్యంలో తగ్గుదల ఏర్పడుతుంది. చివరికి వృద్ధాప్యంలోకి చేరుకున్న తరువాత శక్తి, సామర్థ్యాలన్ని బలహీనమైనప్పుడు ఆ ప్రాపంచిక అభిరుచులన్నింటిని వీడవలసి ఉంటుంది. ఈ ప్రపంచములోనే వాటిని వీడవలసి వచ్చినచో వాటిని ద్వారా మనం సాధించినది ఏమిటి?. కావున వీటి నుండి పశ్చాత్తాపము చేయువారు అదృష్టవంతులు. వారు మొదట దుర్మార్గములను ప్రోత్సహించు దుర్గుణ ఆలోచనలు వీడనాడుదురు. ఆపై వారిలో నుండి ఇలాంటి మలినము, అపవిత్రత దూరమైనప్పుడు వారు గతంలో చేసిన పాపములు, తప్పిదముల పట్ల విచారంమును వ్యక్తపరుస్తూ, పశ్చాత్తాపము చెందుదురు.

మూడవ నిబంధన గట్టి సంకల్పం: అనగా ఇకపై ఇలాంటి తప్పిదాలను చేయనని తదుపరి కొరకు గట్టి సంకల్పం చేసుకోవడం. ఆపై అతడు తన సంకల్పముపై పటిష్టముగా ఉన్నచో అల్లాహ్ తాలా అతనికి స్వఛ్ఛమైన పశ్చాత్తాపమును అనుగ్రహిస్తాడు. చివరికి అతనిలో ఉన్నటువంటి చెడు తత్వాలన్ని అతని నుండి దూరమై సద్గుణాలు, ప్రశంసనీయమైన కార్యక్రమాలు వాటి చోటులో స్థిరపడుతాయి. దీనినే గుణగణాలపై విజయమును సాధించడం అంటారు. ఇందుకు శక్తి సామర్థ్యములను ప్రసాధించడం అల్లాహ్ తాలా ఆధినంలలో గలదు. ఎందుకనగా సర్వ శక్తి సామర్థ్యములన్నింటికి అతడే అధికారి. ఈ విషయమునే ఇలా తెలిపాడు. **ఇన్నల్ ఖువ్వత లిల్లాహి జమీఅన్** (బఖ్రాహ్: 166)

శక్తి సామర్థ్యములన్నియు అల్లాహ్‌కే చెందును. మానవుడు కేవలం బలహీన సృష్టి, బలహీన స్వభావికుడు. **ఖులిఖల్ ఇన్‌సాను జఈఫా** (నిసా: 29) అందుకు వాస్తవం. కావున దేవుని నుండి శక్తి సామర్థ్యములను పొందడం కొరకు పై మూడు నిబంధనలను పూర్తి స్థాయిలో, నిర్లక్ష్యంను, అలసత్వంను వీడి, ఎల్లప్పుడు ఎమరుపాటుగా ఉంటూ అల్లాహ్ తాలాతో దుఆ చేయవలెను. ఫలితముగా అల్లాహ్ తాలా గుణగణాలను పరివర్తనం చేయును.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 119-121, ప్రచురణ ఖాదియాన్ 2018)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

■ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జాబిర్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఒక మహిళ పిల్లి కారణంగా శిక్షించబడింది. ఆ పిల్లిని ఆమే బంధించింది. అందువలన ఆ పిల్లి ఆకలి తో చనిపోయింది. ఆమే ఆ పిల్లి కారణంగా నరకంలో పడిపోయింది. హుజూర్ (స) మరల ఇలా తెలిపారు. నీవు దానిని బంధించావు. దేవునికి సర్వం తెలుసు. నీవు దానికి తినిపించలేదు, త్రాపించలేదు, దానిని వదిలి పెట్టలేదు. వదిలినచో అది భూమిపై దొరికిన వాటిని తింటూ ఉండేది. (అని ఆమేను అడిగారు)

■ హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ప్రళయదినమున అల్లాహ్ తాలా ముగ్గురు వ్యక్తులతో మాట్లాడడు. వారి వైపు కనికరంతో చూడడు. వారిలో ఒకరు తన వ్యాపార సామాగ్రిని విక్రయించడం కోసం ఇప్పుడు మీరు ఇచ్చిన దానికంటే ఎక్కువ ధర వచ్చేదని అబద్ధపు ప్రమాణం చేసేవాడు. మరొకరు అసర్ నమాజ్ తరువాత ఇతర ముసల్మానుల సంపదను కాజేయుటకు అబద్ధపు ప్రమాణం చేయువాడు. మరొక వ్యక్తి తనకు అవసరం లేకున్నా నీటిని అడ్డుకట్టవేసి ఆపువాడు. అల్లాహ్ తాలా వారితో ఇలా అంటాడు. ఏ విధముగానైతే నీవు మిగిలిన, అది కూడ నీవు సృష్టించని నీటిని అడ్డుకున్నావో అదే విధముగా నేను కూడ ఈ రోజు నా అనుగ్రహం నీ వరకు చేరకుండా అడ్డుకుంటాను.

**(సహీ బుఖారి, సంపుటి 4, కితాబుల్ మసాఖాతు ప్రచురణ 2008 ఖాదియాన్)**

**ఈ సంచికలో ...**


**(1) 14 ఫిబ్రవరి 2025 నాటి జుమా ప్రసంగం ........ పేజి 2లో.**

**(2) 21ఫిబ్రవరి 2025 నాటి జుమా ప్రసంగం ...... పేజి 7లో.**



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

**ఖైబర్ యుద్ధ ప్రస్తావన కొనసాగుతున్నది. నేడు ఖైబర్‌కు చెందిన రెండవ కోటను గూర్చి ప్రస్తావించెదను. ఇది రెండవ కోట, ఈ కోట పేరు సొాఅబ్ బిన్ ముఆజ్ . ఈ కోటలో ఖైబర్‌కు చెందిన ఇతర కోటలన్నింటి కన్న ఎక్కువగా తినుబండరాలు, పశువులు, సంపద, సామాగ్రి ఉన్నాయి. ఈ కోటలో 500ల మంది యుద్ధ వీరులు ఉన్నారు.**

---

**ఆ రోజు ముసల్మానులలో కొంత మంది అనుచరులు వీరమరణం పొందారు. యూదులలో కూడ 10 మంది మృతి చెందారు. చివరికి హుజూర్ (స) విజయాన్ని సాధించారు. ఈ కోట నతాత ప్రజల కోటలలో చివరి కోట. ఈ నతాత కోటను జయించిన తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం షఖ్ ప్రజల కోటల వైపు బయలు దేరినారు. నేను ముందుగా తెల్పినట్లుగా ఇది కోటకు చెందిన మూడవ భాగపు కోటలు.**

---

**ఖమూస్ కోట జయించిన ప్రస్తావనలో మరికొన్ని కథనాలు ఉన్నాయి. ఖమూస్ కోటను జయించిన విషయంను గూర్చి జీవిత కథనాల గ్రంథాలలో ఆ కోటను 20 రోజుల వరకు ముట్టడించినట్లుగా, చివరికి హజ్రత్ అలీ రజి యూదులతో భీకరముగా యుద్ధం చేసిన తరువాత ఈ కోట జయించబడినట్లుగా పేర్కొనడం జరిగింది.**

---

**కేవలం సంపదను సమకూర్చుకోవడం కోసం యుద్ధం చేసేవారని కూడ నిరాధారమైన ఆరోపణలు చేశారు. ఖైబర్ యుద్ధం విషయానికి వచ్చినచో దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మదీనా నుండి బయలుదేరుటకు ముందే "యుద్ధ సంపద ఆశతో లేదా ఆకాంక్ష తో ఎవ్వరైన రావాలనుకుంటే అలాంటి వారు మాతో రాకూడదు అని " ప్రకటించారు.**

---

**గౌ॥ షరీఫ్ అహ్మద్ సాహెబ్ కాల్వా గారి కుమారుడైన మాస్టర్ మన్సూర్ అహ్మద్ కాల్వా, కొన్ని రోజుల క్రితం వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 14 ఫిబ్రవరి 2025, ( 14 తబ్లీఘ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఖైబర్ యుద్ధ ప్రస్తావన కొనసాగుతున్నది. నేడు ఖైబర్‌కు చెందిన రెండవ కోటను గూర్చి ప్రస్తావించెదను. ఇది రెండవ కోట, ఈ కోట పేరు సొాఅబ్ బిన్ ముఆజ్ . ఈ కోటలో ఖైబర్‌కు చెందిన ఇతర కోటలన్నింటి కన్న ఎక్కువగా తినుబండరాలు, పశువులు, సంపద, సామాగ్రి ఉన్నాయి. ఈ కోటలో 500ల మంది యుద్ధ వీరులు ఉన్నారు. హజ్రత్ కఅబ్ బిన్ ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. వారు మూడు రోజుల పాటు సొాఅబ్ బిన్ ముఅజ్ కోటను ముట్టడించారు. ఇది కూడ చాలా దృఢమైన కోట. హజ్రత్ ముఅత్తిబ్ అస్లమీ రజి ఇలా ఉల్లేఖించారు. అస్లం తెగవారు ఖైబర్‌లో తీవ్ర ఆకలిదప్పికలకు గురైనారు. కావున అస్లం తెగవారు హజ్రత్ అస్మా బిన్ హారిస్ రజిను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి పంపుటకు సిద్ధమైనారు. ఈ క్రమంలోనే అస్లం తెగవారు హజ్రత్ అస్మా బిన్ హారిస రజితో " నీవు మా తరుపున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంలు తెల్పుము. ఆపై ఆకలి దప్పికలు మమ్ము బలహీనం చేశాయి, పరిస్థితులు చాలా ధయనీయముగా ఉన్నాయని విన్నవించుము " అని అన్నారు. హజ్రత్ అస్మా రజి అస్లం తెగవారి సలాంను హుజూర్ (స) కు అందజేశారు. ఆపై అస్లం తెగవారి విన్నపాన్ని అనగా " మమ్ములను ఆకలి దప్పికలు చాలా బలహీన పర్చాయి. కావున ఓ దైవ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం! మా కోసం మీరు దుఆ చేయండి ని" వినిపించారు. అందుకు హుజూర్ (స) దుఆ చేశారు. ఆపై ఇలా అన్నారు. నా ప్రాణాలు అరచేతిలో ఉన్నటు వంటి ఆ అల్లాహ్ ప్రమాణం! మీకు బలాన్ని చేకూర్చడానికి నా వద్ద ఎలాంటి తినుబంధారాలు లేవు. నా వద్ద తినడానికి ఏమి లేదు. ప్రస్తుతం ఆకలి దప్పికలతో నిస్సహాయ స్థితిలో ఉన్న వారి పరిస్థితిని నేను అంచనా వేయగలను. మరల " ఓ అల్లాహ్! ఆహార ధాన్యాలు, క్రొవ్వు పదార్థాలు ఉన్నటువంటి కోటను వీరి కోసం త్వరగా గెలిపించుము " అని దుఆ చేశారు. ఆపై హుజూర్ (స) యుద్ధం కోసం పతాకంను సిద్ధం చేసి దానిని హుబాబ్ బిన్ ముంజిర్ రజికు అప్పగించారు. **(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 121-122, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

ఈ యుద్ధ వివరణలో ఇలా పేర్కొన్నారు. యూదులలో నుండి యోషఅ అనే పేరుగల ఒక వ్యక్తి వ్యక్తిగత పోరాటం కోసం, ఒకరితో మరొకరు చేయునట్టి ఒంటరి పోరాటం కోసం కోటలో నుండి బయటికి వచ్చాడు. అతడు పోరాడుటకు రేచ్చగొట్టాడు. అందుకు వెంటనే హజ్రత్ హుబ్బాబ్ బిన్ ముంజిర్ రజి అతనితో పోరాడుటకు ముందుకు వచ్చారు. అతనిని పోరాడుతూ, పోరాడుతూ చివరికి హజ్రత్ హుబ్బాబ్ రజి ఆ యూదుడిని హతమార్చినారు. ఆ తరువాత జియాద్ అనే పేరుగల మరొక యూదుడు వచ్చాడు. అప్పుడు హజ్రత్ అమ్మార బిన్ ఉక్బా ఘఫ్ఫారి రజి అతనితో తలపడుటకు ముందుకు వచ్చారు. ఆపై ఆ యూదుడి తలపై బలంగా దాడి చేయగా, అతని తల పగిలిపోయింది. అప్పుడు హజ్రత్ అమ్మార బిన్ ఉక్బా ఘఫ్ఫారి రజి ఇలా అన్నారు. చూడు! ఘఫ్ఫారి అనబడే నేను యవ్వనంలో ఉన్నాను. అలా పలికినప్పుడు కొందరు అనుచరులు అతని జిహాద్ వృధా అయిపోయినది అని పలుకసాగారు. అనగా వారు తమ తెగను గూర్చి పొగుడుకున్నారు మరియు తన గురించి నేను ఘఫ్ఫారిని అని గొప్పగా చెప్పుకున్నారు. నీవు నీ గొప్పతనాన్ని చెప్పుకోవడం అనేది మంచి పద్ధతి కాదు అని అనుచరులు అన్నారు. ఈ విషయం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కు తెలియజేయడం జరిగింది. అందుకు హుజూర్ (స) " ఏం పర్వాలేదు, అతనికి ప్రతిఫలం లభిస్తుంది. ప్రశింసబడుతాడు, ఇలాంటి సందర్భములో ఇలా పలకడం తప్పేమి కాదు. " అని అన్నారు.

హజ్రత్ ముహమ్మద్ బిన్ ముసల్మా రజి ఇలా తెలియజేశారు. " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను నేను చూశాను. హుజూర్ (స) బాణాలు వేస్తున్నారు. ఒక్క బాణం కూడ వృధా పోలేదు. హుజూర్ (స) నా వైపు చూస్తూ చిరునవ్వు చిందించారు.

హజ్రత్ హుబ్బాబ్ బిన్ ముంజిర్ రజి తమ సైనికులతో కలిసి కోటలోకి ప్రవేశించి భీకరముగా యుద్ధం చేశారు. ఆ కోటను జయించారు. కోటలో ఉన్నటు వంటి సాయుధ, సంపద మరియు ధాన్యాగారంలను ఆధీనపర్చుకున్నారు. యుద్ధంలో పాల్గొన్న అనేక మంది యూదులు మృతి చెందారు. మరికొందరు ఖైది చేయబడ్డారు. ఆకలి కారణంగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను దుఆ చేయమని కోరిన హజ్రత్ ముఅత్తిబ్ అస్లమీ రజి ఇలా తెలిపారు. మేము హుజూర్ (స) నుండి తిరిగి మా తెగవారి వద్దకు రాక ముందే అల్లాహ్ తాలా సొాఅబ్ బిన్ ముఆజ్ కోటపై విజయాన్ని ప్రసాదించాడు. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఆకలి దప్పికలు మమ్ములను చాలా బలహీన పరిచాయి అని సంభాషించి, విన్నవించుకోని, తిరిగి మా తెగవారి వద్దకు చేరుకునే సమయంలోనే యుద్ధం మొదలైనది, విజయం కూడ లభించినది. హజ్రత్ జాబిర్ రజి ఇలా ఉల్లేఖించారు. సొాఅబ్ అనే కోటలో నుండి ఇతర కోటలలో లభించనంత పెద్ద మొత్తంలో ఆహార పదార్థాలు, సంపద, సామాగ్రి మాకు లభించాయి. వాటిలో అధికముగా జొన్నలు, ఖర్జూరము, నెయ్యి, తేనే, నూనే మరియు క్రొవ్వు పదార్థాలు ఉన్నాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రకటన కర్త " మీకు కావలసినంతగా తినండి, మీ జంతువులకు కూడ తినిపించండి, కాని ఎవరు ఏమి తీసుకవెళ్ళకూడదు " అని చాటింపు చేశాడు. ఎంత తినాలకున్న ఇక్కడే తినండి. **(ఫతహ్ ఖైబర్, రచయిత అల్లామా ముహమ్మద్ అహ్మద్ బిష్మల్, పేజి 140, నఫీస్ అకాడమీ, కరాచి) (సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 122, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

ఇప్పుడు మూడవ కోటను గూర్చిన ప్రస్తావన కొనసాగుతుంది. ఈ కోటకు జుబైర్ బిన్ అవామ్ అని పేరు పెట్టారు. ఈ కోట విజయంను గూర్చిన వివరాలు ఈ విధముగా ఉన్నాయి. ఈ కోట యొక్క అసలు పేరు ఖుల్లా. కాని తరువాత ఈ కోట హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి గారి భాగంలోకి వెళ్ళినందున ఈ కోటకు జుబైర్ అని పేరు ప్రాముఖ్యతను సంతరించుకున్నది. యూదులు ఓటమిని చవి చూస్తూ నాయిమ్ మరియు సొఅబ్ బిన్ మాఅజ్ కోటల నుండి జుబైర్ బిన్ అవామ్ కోటలోకి పారిపోయినప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ కోటను కూడ ముట్టడించారు. ఈ కోట పర్వతపు అంచున ఉన్నది. హుజూర్ (స) మూడు రోజుల పాటు ఈ కోటను ముట్టడించారు. ఈ తరుణంలో ఘుజాల్ అనే ఒక యూదుడు బయటికి వచ్చి ఓ అబుల్ ఖాసిం! ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉద్దేశిస్తూ (ముస్లిమేతరులు ఈ పేరుతోనే పిలిచేవారు) మీరు నాకు అభయాన్ని ఇచ్చినచో, నేను మీకు నితాత్ ప్రజల నుండి విముక్తి పొందుటకు అనువైన విషయాలను తెలియజేస్తాను అనగా మీరు ఆ కోటను జయించగలరు. మీరు షఖ్ తెగవారి వైపు వెళ్ళినచో నిశ్చయముగా షఖ్ తెగవారు ఇప్పటికే మీ ప్రతాపం వలన ఆందోళనలో మునిగి ఉన్నారు. ఆ తరువాత మీరు ఇతర కోటల వైపు కూడ వెళ్ళగలరు అని విన్నవించుకున్నాడు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతని కుటుంబ సభ్యులకు, అతని సంపదకు అభయాన్ని ప్రసాదించారు. అప్పుడు ఆ యూదుడు ఇలా అన్నాడు. ఒకవేళ మీరు ఇలా ఒక నెలపాటు ముట్టడి చేసి ఉన్నా కూడ వారికి ఎలాంటి ఇబ్బంది తలెత్తదు. నిజానికి వారి కోట భూభాగంలో సురంగాలు ఉన్నాయి. వారు రాత్రివేళ బయటికి వచ్చి వారికి కావలసినంత నీటిని తీసుకోని తిరిగి కోటలోకి వెళ్ళుతున్నారు. అలా వారు మీతో పోరాడుతున్నారు. కావున ఒకవేళ మీరు వారి నీటి మార్గాలను అడ్డుకున్నచో వారి తమ పోరాటాన్ని వదిలివేస్తారు. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ యూదుడితో కలిసి వెళ్ళారు. ఆపై ఆయా నీటి మార్గాలను అడ్డుకున్నారు. ఎప్పుడైతే వారి నీటి మార్గాలు మూసుకపోయాయో, అప్పుడు వారు బయటికి వచ్చి భీకరమైన యుద్ధం చేశారు. యుద్ధం మొదలైనది. ఆ రోజు ముసల్మానులలో కొంత మంది అనుచరులు వీరమరణం పొందారు. యూదులలో కూడ 10 మంది మృతి చెందారు. చివరికి హుజూర్ (స) విజయాన్ని సాధించారు. ఈ కోట నతాత ప్రజల కోటలలో చివరి కోట. ఈ నతాత కోటను జయించిన తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం షఖ్ ప్రజల కోటల వైపు బయలు దేరినారు. నేను ముందుగా తెల్పినట్లుగా ఇది కోటకు చెందిన మూడవ భాగపు కోటలు.

**(షరఅ జర్కాని, సంపుటి 3, పేజి 265, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(సుబూలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 5, పజి 122-123 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

ఇక్కడ యూదుల నాయకుడైన సల్లామ్ బిన్ మిష్కమ్ మరణ ప్రస్తావన కూడ గలదు. నితాత తెగకు చెందిన కోటల యుద్ధంలో సల్లామా బిన్ మిష్కమ్ కూడ ముసల్మానుల చేతిలో హతుడైనాడు. సల్లామ్ నజీర్ తెగకు చెందిన ప్రముఖ నాయకుడు. యూదుల పర్యవేక్షుడు కూడ. కాని అతడు అనారోగ్యానికి గురైనాడు. అతడు ఇతర యూద నాయకుల వలే యుద్ధంలో పాల్గొనలేదు. అనగా స్వయముగా అతడు ఖడ్గాన్ని గాని, బాణాలను గాని తీసుకోని యుద్ధంలో పాల్గొనలేదు. కతీబఅ ప్రాంతానికి వెళ్ళమని అతని మిత్రులు అతనికి సలహా ఇచ్చారు. ఎందుకనగా ఆ ప్రాంతం చాలా సురక్షితమైన ప్రాంతం. కాని సల్లామా బిన్ మిష్కన్ శాశ్విత వ్యాది గ్రస్తుడైన కూడ వారి సలహాను పట్టించుకోలేదు. అలా అతడు నితాత ప్రాంతంలోనే ఉన్నందున చివరికి అతడు ముసల్మానుల చేతిలో మృతి చెందాడు.

**(సీరత్ ఇన్సైక్లోపీడియా సంపుటి 8, పేజి 385, దారుస్సలామ్ రియాజ్)**

నిజానికి అతడు అనారోగ్యముగానే ఉండి, ఆచరణాత్మకముగా యుద్ధంలో పాల్గొనక పోయినా కూడ అతనిని హతమార్చడం అభ్యంతరమైన విషయమేమి కాజాలదు. ఎందుకనగా అతడు తన సైన్యాన్ని యుద్ధం కొరకు సిద్ధం చేశాడు. అంతేగాకా ఆ సైన్యంపు పర్యవేక్షణ కూడ అతడే చూస్తున్నాడు. అందువలనే ఆ యుద్ధ వాతవరణంలో ఒక అనుచరుడు అతనిని కూడ హతమార్చినాడు. అందుకు గల కారణం అతని మిత్రులు అతనితో పాటు అక్కడే ఉన్నారు. సైన్యాధ్యక్షుడికి చాలా ప్రాధాన్యత ఉంటుంది. పైగా సైన్యాధ్యక్షుడి మరణంతో సైన్యం భీతిల్లుతుంది. కావున అతనిని హత్యచేయడం అభ్యంతరమైన, ఆరోపించదగిన విషయమేమి కాదు.

షఖ్ కు చెందిన రెండు కోటలు ముట్టడి, షఖ్ కోట మరియు దానికి చెందిన రెండు లేదా మూడు కోటలను కూడ ఒకేసారి ముట్టడి చేయడం జరిగింది. కావున ఆ కోటల విజయంను గూర్చిన ప్రస్తావన ఇలా గలదు.

షఖ్కు చెందిన మొదటి కోట, నిజానికి ఇక్కడ రెండు కోటలు ఉన్నాయి. కావున షఖ్కు చెందిన మొదటి కోట నుండి హుజూర్ (స) ముట్టడిని ప్రారంభించారు. ఆ కోట పేరు ఉబై. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమ్వాన్ అనే ఒక కొండ అంచున నిలబడినారు. హుజూర్ (స) ఆ కొండ అంచున నిలబడి కోటలో ఉన్నవారితో యుద్ధం చేశారు. ప్రారంభంలో ఒక యూదుడు ఒంటరి పోరాటం కోసం ఆహ్వానించాడు. అతనితో తలపడుటకు హజ్రత్ హుబ్బాబ్ రజి ముందుకు వచ్చారు. వారు ఇరువురు ఒకరిపై మరొకరు దాడులు చేసుకున్నారు. హజ్రత్ హుబ్బాబ్ రజి తన ఖడ్గంతో ఆ యూదుడి కుడి భుజంను మధ్యలో నుండి నరికివేశాడు. ఫలితముగా అతని చేతిలో నుండి అతని ఖడ్గం క్రింద పడిపోయింది. అలా అతడు తన ఓటమిని పసిగట్టి వెంటనే కోటలోకి పారిపోయాడు. ఆ తరువాత మరొక యూదుడు బయటికి వచ్చి రెచ్చగొట్టసాగాడు. అందుకు ముసల్మానులలో నుండి హజష్ తెగకు చెందిన ఒక ముసల్మానుడు ముందుకు వచ్చాడు కాని, అతడు ఆ పోటిలో వీరమరణం పొందాడు. అందుకు ఆ యూదుడు అక్కడే నిలబడి మరొక వ్యక్తిని పోటికి రమ్మని పిలిచాడు. అప్పుడు హజ్రత్ అబూ దజాన రజి ముందుకు వచ్చాడరు. హజ్రత్ అబూ దజాన రజి గారు తన తల కవచంపై ఎరుపు రంగు తలపాగను చుట్టుకున్నారు. ఆ యూదుడు చాలా గర్వంగా నడుస్తున్నాడు. హజ్రత్ అబూ దజాన రజి వెంటనే ముందుకు వచ్చి అతనిపై ఖడ్గంతో దాడి చేశారు. అలా వారు రజి ఆ యూదుడి కాలును నరికి వేశారు, ఫలితముగా అతడు మరణించాడు. హజ్రత్ అబూదజాన రజి అతడి ఆయుధాలను, కవచాలను మరియు ఖడ్గాలను తీసుకోని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. హుజూర్ (స) ఆ వస్తువులను హజ్రత్ అబూ దజాన రజికే ఇచ్చివేశారు. అలా యూదులు ఒక ఒంటరి పోరాటానికి రావడానికి భయపడ్డారు. అనగా అతని తరువాత మరెవ్వరు కూడ ముందుకు రాలేదు. అందువలన ముసల్మానులు అల్లాహ్ అక్బర్ అనే నినాదాలతో ఒక్కసారిగా యుద్ధంను ప్రారంభించారు. కోటలోకి ప్రవేశించారు. ముసల్మానులలో అందరి కంటే ముందు హజ్రత్ అబూ దజాన రజియే కోటలోకి ప్రవేశించారు. ఆ కోటలకు ముసల్మానులకు ఆయుధాలు, సంపద, సామాగ్రి, ఆహార పదార్థాలు మరియు మేకలు వంటివి లభించాయి. యూదులందరు పారిపోయారు. చూడడానికి వారు జింకల వలే గోడలు దూకి పారిపోయారు. అలా వారు షఖ్ కు చెందిన ఒక కోట నుండి మరొక కోటలోకి చాలా వేగంగా పారిపోయారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో కలిసి మరల ఆ యూదుల వైపు వెళ్ళారు. అక్కడ యుద్ధం జరిగింది. యూదులు ఈసారి ముసల్మానులపై బాణాల వర్షంను కరిపించడమే కాకుండా రాళ్ళను కూడ విసిరి వేయడం ప్రారంభించారు. యూదులకు సమాధానంగా ముసల్మానులు కూడ బాణాల వర్షాన్ని కురిపించారు. కాని యూదుల బాణాలు ముసల్మానులకు చాలా నష్టాన్ని కల్గించాయి. ఎందుకనగా యూదులు కోట బురుజుల నుండి, పై నుండి ముసల్మానులపై బాణాలు వేస్తున్నారు. కాని ముసల్మానులు కోటలోపల క్రింది భాగంలో ఉన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు కూడ అనుచరులతో కలిసి యూదులపై బాణాలు వేశారు. బహుశా యూదులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను లక్ష్యం చేసుకోని బాణాలు వేశారని చెప్పవచ్చును. ఎందుకనగా హుజూర్ (స) ఉన్న ప్రాంతంలోనే ఎక్కువ బాణాలు పడసాగాయి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల మ ధ్యలోనే ఉన్నారు. అయినా కూడ ఒక బాణం వచ్చి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి దుస్తువులకు తగిలింది.

మరొక కథనములో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు బాణం తగలడం వలన గాయపడినట్లుగా పేర్కొనడం జరిగింది. బాణం తగలడం వలన హుజూర్ (స) గారి దుస్తువులు చిరిగిపోయాయి. దైవ ప్రవక్త (స) ఆ బాణంను తీసివేశారు. ఆపై ఒక పిడికిలి నిండా ఇసుకరాళ్ళను తీసుకోని, వాటిని కోట వైపు విసిరి వేశారు. ఫలితముగా యూదుల కోట కంపించసాగింది. అంతలోనే ముసల్మానులు యూదులను పట్టుకున్నారు. అలా ఆ కోట జయించడం జరిగింది.

**(ఫతహ్ ఖైబర్, అల్లామా ముహమ్మద్ అహ్మద్ బాష్మీల్ పేజి 156-157, నఫీస్ అకాడమీ కరాచి,)(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 123, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

మరల కతీబాకు చెందిన మూడు కోటలు గలవు. ఆ మూడు కోటలను ముసల్మానులు ముట్టడించారు. ఈ ముట్టడిని గూర్చి ఈ విధముగా లిఖించబడింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నతాత మరియు షఖ్ ప్రాంతంలోని కోటలను జయించిన తరుణంలో యూదులు కతీబా ప్రాంతంలోని మూడు కోటలైన వతీహ్, సులాలిమ్ మరియు ఖమూస్లలోకి పారిపోయారు. కతీబా ప్రాంతంలోని కోటలలో ఖమూస్ కోట చాలా పెద్దది. ఈ కోట అన్నిటికంటే చాలా సురక్షితమైనది. యూదులు ఈ మూడు కోటలలోకి వచ్చి తలదాచుకున్నారు. వారు కోటల నుండి క్రిందికి కూడ త్రొంగి చూసేవారు కాదు. వారిలో ఎవరు కూడ తమ వీరత్వాన్ని ప్రదర్శించుటకు ఒంటరిపోరాటానికి రావడానికి సిద్ధముగా లేరు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 14 రోజుల వరకు ఈ కోటలను ముట్టడించారు. చివరికి హుజూర్ (స) వారిపై ఫిరంగ్లతో దాడులు చేయుటకు ఏర్పాట్లు చేశారు. అనగా ఫిరంగ్ల ద్వారా రాళ్ళ దాఢి చేస్తారు. ఎప్పుడైతే యూదులకు తమ వినాశనం ఖచ్చితమని అర్థమైనదో అప్పుడు వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఒప్పందం చేసుకోవడానికి ముందుకు వచ్చారు. ఇందుకోసం వారు కినాన బిన్ అబూ హుఖైక్ అనే యూద నాయకుడు షమ్మాఖ్ అనే వ్యక్తిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి " మేము మీతో చర్చించాలనుకుంటున్నాము" అనే సందేశాన్ని ఇచ్చి పంపాడు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతినిచ్చారు. కినాన బిన్ అబూ హుఖైఖ్ కోట క్రిందికి దిగి వచ్చి దైవ ప్రవక్త (స)తో శాంతి

ఒప్పందం చేసుకున్నాడు. ఆ తరువాత హుజూర్ (స) అనుచరులను పంపగా, వారు కోటలోని సంపదను ఆధీనం చేసుకున్నారు. అనగా అనుచరులు యూదుల సంపదను ఆధీనపర్చుకున్నారు. వారి కోటలో 100 కవచాలు, 400ల ఖడ్గాలు, 1000 భర్చీలు, 500ల విల్లులు బాణాలతో పాటు అధీనపర్చుకున్నారు.

**(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 131, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(అస్సిరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్ భాగం 3, పేజి 376, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

ఖమూస్ కోట జయించిన ప్రస్తావనలో మరికొన్ని కథనాలు ఉన్నాయి. ఖమూస్ కోటను జయించిన విషయంను గూర్చి జీవిత కథనాల గ్రంథాలలో ఆ కోటను 20 రోజుల వరకు ముట్టడించినట్లుగా, చివరికి హజ్రత్ అలీ రజి యూదులతో భీకరముగా యుద్ధం చేసిన తరువాత ఈ కోట జయించబడినట్లుగా పేర్కొనడం జరిగింది. అంతేగాకుండా ఈ కోట వివరాలను ప్రస్తావించు విషయంలో జీవిత రచయితలు నయీమ్ కోట వివరాలను ప్రస్తావించినట్లుగానే ఇతర రచయితల వలే పేర్కొన్నారు. **(షరఅ జర్కాని, సంపుటి 3, పేజి 256, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)((సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 8, పేజి 392-393, దారుస్సలాం రియాజ్)(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 124-126 దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

మొత్తానికి ఈ కోటను జయించారు. యూదులతో మరొక ఒప్పందం జరిగింది. ఆ ఒప్పందపు నిబంధనలు ఇలా ఉన్నాయి.

1) యూదులు తప్పకుండా అన్ని కోటలను ఖాళీ చేయాలి. తమ ఆయుధాలను, సంపదను, సామాగ్రిని విడిచి వెళ్ళాలి. అవన్నీ ఇస్లామీయ సైన్యానికి చెందుతాయి. అవన్నీ ముసల్మానుల ఆస్తులుగా పరిగణించబడుతాయి. అనగా వారు తమ ఆయుధాలను ముసల్మానులు అప్పగించవలెను. నేటి కాలంలో ఏ విధముగానైతే సరెండర్ అని అంటారో అలా చేయడం.

2) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చర్చల ప్రకారంగా యూదుల ప్రాణాలను కాపాడుతారు. మరియు వారి భార్య, పిల్లలను బానిసలుగా చేయకుండా క్షమిస్తారు. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదులను కాపాడుతానని, హత్య చేయనని, వారి భార్య పిల్లలను కూడ క్షమించివేస్తానని తెలిపారు.

3) యూదుల తప్పకుండా ఖైబర్ ప్రాంతాన్ని వీడి సిరియావైపు వెళ్ళిపోవాలి.

4) సిరియా వైపు వెళ్ళుతున్నప్పుడు వారి సవారీలు మోసుకెళ్ళ గలిగినంత సంపదను తమ వెంట తీసుకవెళ్ళడానికి ముసల్మానులు అనుమతిస్తారు.

5) గుప్త నిధులకు చెందిన వివరాలన్నింటిని కూడ యూదులు తప్పకుండా ముసల్మానులకు తెలియజేయాలి. అనగా జయించిన వారికి అప్పగించాలి.

6) ఒకవేళ యూదులు ఈ ఒప్పంద నిబంధనలకు విరుద్ధముగా వ్యవహరించినా, తెలియజేయవలసిన వివరాలన్నింటిని తెలియజేయక పోయినా ముసల్మానులకు యూదులను సంరక్షించవలసిన బాధ్యత ఉండదు. పైగా ముసల్మానులు ఒప్పంద నిబంధనల నుండి స్వతంత్రులవుతారు. ఆపై యూదుల సంపద మరియు వారి భార్య పిల్లలు అందరు ముసల్మానులకు బానిసలుగా పరిగణించ బడుతారనే విషయాన్ని యూదులు ముక్త కంఠముతో ఆమోదించాలి.

**(ఫతహ్ ఖైబర్ అల్లామా ముహమ్మద్ అహ్మద్ బాష్మీల్, పేజి 185-186, నఫీస్ అకాడమీ కరాచి)**

ఖైబర్‌ను జయించిన తరువాత యూదులను మరల ఖైబర్‌లోనే నివాసం ఉండుటకు అనుమతించినట్లు మరియు వారికి అక్కడి పంటలలో సగ భాగం తోటలను అప్పగించిన ప్రస్తావన కూడ లభిస్తుంది. ఈ విషయంను గూర్చి ఇలా లిఖించడం జరిగింది. ఒప్పందం ప్రకారం యూదులు సిరియా వైపు వెళ్ళవలసి ఉండెను. కాని యూదులు మరల దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సన్నిధికి చేరుకోని తమను ఖైబర్‌లోనే ఉండుటకు అనుమతించవలసిందిగా, ఫలితముగా వారు అక్కడి వ్యవసాయ పనులు చేసిపెడతామని విన్నవించుకున్నారు. ఎందుకనగా వారికి వ్యవసాయ పనులు బాగా తెలుసు. అందువలన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి విన్నపాన్ని మన్నించి వారిని ఖైబర్‌లోనే నివాసం ఉండుటకు అనుమతించారు. అంతేగాకా వారికి వ్యవసాయ పనులను అప్పగించారు. ఫలితముగా వారికి పండిన పంటలలో సగ భాగం ఇచ్చేందుకు మాట ఇచ్చారు. అలా వారి పట్ల చాలా సున్నితముగా వ్యవహరించడం జరిగింది. సహి బుఖారికి చెందిన ఒక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ రజి ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యూదులకు ఖైబర్ ప్రాంతాన్ని వ్యవసాయ పనులు చేయడానికి అప్పగించారు. వారు అక్కడ వ్యవసాయ పనులు చేస్తారు. ఫలితముగా వారికి సగం పంట కేటాయించబడుతుంది.

**(ఫతహ్ ఖైబర్, అల్లామా ముహమ్మద్ అహ్మద్ బాష్మీల్, పేజి 57, నఫీస్ అకాడమీ కరాచి, )(సహీ బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ మఆమలతున్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం లి అహలే ఖైబర్ హదీస్ 4248)**

ఖైబర్‌లో వీరమరణం పొందిన అనుచరుల సంఖ్య 17. వారి పేర్లు ఈ క్రింది విధముగా ఉన్నాయి.

హజ్రత్ రబిఅ బిన్ అక్సమ్ రజి, సఖఫ్ బిన్ అమర్ రజి, హజ్రత్ రఫఅ బిన్ మస్‌రూహ్ రజి, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమయ్యా రజి, హజ్రత్ మహ్మూద్ బిన్ మస్‌లమ రజి, హజ్రత్ అబూ జయ్యాహ్ బిన్ నుఅమాన్ రజి, హజ్రత్ హారిస్ బిన్ హాతిబ్ రజి, హజ్రత్ అద్ది బిన్ ముర్రతు రజి, హజ్రత్ ఔస్ బిన్ హబీబ్ రజి, హజ్రత్ ఉనైఫ్ బిన్ వాఇల్ రజి, హజ్రత్ మస్‌వూద్ బిన్ సఅద్ రజి, హజ్రత్ బిషర్ బిన్ బరాఅ రజి, హజ్రత్ ఫుజైల్ బిన్ నుఅమాన్ రజి, హజ్రత్ ఆమిర్ బిన్ అక్వాఅ రజి, హజ్రత్ అమ్మార బిన్ ఉఖ్బా రజి మరియు ఎబిసీనియాకు చెందిన బానిస అయినా హజ్రత్ యసార్ రజి, అష్‌జఅ తెగకు చెందిన ఒక వ్యక్తి కూడ వీరమరణం పొందారు, కాని వారి పేరు పొందపర్చలేక పోయారు.

యూదులకు చెందిన 93 మంది ఈ యుద్ధంలో మృతి చెందారు. వారిలో ని ప్రధానమైన నాయకుల పేర్లు ఈ విధముగా ఉన్నాయి. హారిస్, అబూ జైనబ్, మర్‌హబ్, ఉసైర్ యాసిర్, ఆమిర్, కినాన బిన్ ఉబైల్ హుఖైఖ్.

**(అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 2, పేజి 82, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)( కితాబుల్ మఘాజి, సంపుటి 2, పేజి 160, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(ఇమ్తిఅల్ అస్మా సంపుటి 1, పేజి 323, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(షరఅ జర్కాని, సంపుటి 3, పేజి 264, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

ఖైబర్‌కు చెందిన మరికొన్ని ఘటనలను గూర్చిన ప్రస్తావన కూడ గలదు. వాటిలో కినాన బిన్ రబీఅ హత్య ఒకటి. చారిత్రక మరియు జీవిత రచనలలో పేర్కొనబడిన అంశాల దృష్ట్యా చూసినచో ఖైబర్‌ను జయించిన తరువాత యూదులు ఒక ఒప్పందం చేసుకున్నారు. ఆ తరువాత ప్రజలు కినాన మరియు అతని సోదరుడైన రబీలను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకవచ్చారు. కినాన ఖైబర్ మొత్తానికి అధిపతిగా కొనసాగుచున్నాడు. ఇతడు హజ్రత్ సఫియా రజి గారి భర్త కూడ. రబీఅ వారి పిన్నాన కుమారుడు. బనూ నజీర్ తెగకు చెందిన నాయకుడు హుయ్యా బిన్ అఖ్తబ్ యొక్క సంపద కినాన వద్ద ఉండేది. అందులో బంగారం, వెండికి చెందిన ఆభరణాలు ఉన్నాయి. ఆ ఆభరణాలను అతడు అరబ్ ప్రజలకు వారి వివాహ, ఇతర కార్యక్రమాల కోసం అద్దెకు ఇచ్చేవాడు. ఆ సంపద ఎక్కడ ఉన్నది? అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఇద్దరిని అడిగారు. అందుకు వారు ఇద్దరు మేము మదీనా నుండి వలస వచ్చిన తరుణంలో నెమ్మది నెమ్మదిగా ఆ సంపద మొత్తం ఖర్చు అయిపోంది అని సమాధానం ఇచ్చారు. మరొక కథనములో వారు ఇలా అన్నట్లుగా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉద్దేశించి వారు ఇలా అన్నారు. ఓ అబుల్ ఖాసిం! మేము ఆ సంపదను మా ఈ యుద్ధం కోసం ఖర్చు చేశాము. ఇప్పుడు మా వద్ద ఏమియు మిగలలేదు. మేము ఆ సంపదను ఈ రోజు కోసమే సమకూర్చుతూ వచ్చాము. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారితో మీరు మదీనా నుండి వలస వచ్చి చాలా సంవత్సరాలు కూడ కావడం లేదు, అంత సంపద ఖర్చు కూడ కాజాలదు అని అన్నారు. అందుకు వారు తమ వద్ద ఏమి మిగలలేదు అని ప్రమాణం చేశారు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరల వారితో " ఒకవేళ మీ వద్ద ఆ సంపదలో నుండి ఏమైన లభించినచో, మీ విషయంలో అల్లాహ్ మరియు అతని ప్రవక్తకు ఎలాంటి బాధ్యత ఉండదు'' అని తెలియజేశారు. అందుకు వారు కూడ అలాగే మంచిది అని సమాధానం ఇచ్చారు. ఇట్టి సంభాషణలకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబుబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ జుబైర్ రజిను సాక్ష్యాలుగా ప్రకటించారు. ఆ క్రమంలోనే ఒక యూదుడు కినాన వద్దకు వెళ్ళి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ నుండి అడుగుతున్న సంపదను ఒకవేళ మీ వద్ద ఉన్నచో ఇచ్చివేయండి. లేదా ఆ సంపద ఎక్కడ ఉన్నదో వారికి చెప్పండి ఫలితముగా మీ ప్రాణాలు కాపాడబడుతాయి, లేనిచో దేవుని ప్రమాణం! తప్పకుండా వారు ఆ సంపదను స్వాధీన పర్చుకుంటారు అని అన్నాడు. ఇబ్నే ఉబైల్ హుఖైఖ్ అతనిని కోపగించుకోగా, ఆ యూదుడు ప్రక్కకు వెళ్ళి కూర్చున్నాడు. ఈ ఘటన ఒక చారిత్ర గ్రంథంలో పొందుపర్చబడింది.

**(త్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 2, పేజి 86, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(తారీఖుల్ ఖమీస్, సంపుటి 2, పేజి 415, దారుస్సాదిర్ బీరూట్)(కితాబుల్ మఘాజి, సంపుటి 2, పేజి 140, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా పేర్కొన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఇద్దరితో " ఇకవేళ మీరు ఏదైన వస్తువును నాకు తెలియకుండా దాచినచో, ఆ తరువాత ఆ వస్తువు నాకు దొరికినచో అప్పుడు మీ ఇద్దరికి మరణ శిక్ష విధించబడుతుంది. మీ భార్య పిల్లలు బానిసలవుతారు'' అని తెల్పినా కూడ అందుకు వారు సరే మంచిది అని మాత్రమే సమాధానం ఇచ్చారు. చారిత్రక గ్రంథాలలోని ఒక గ్రంథములో ఈ సంపద బయటపడినట్లుగా పొందుపర్చిన ఒక కథనము ఇలా ప్రస్తావించబడింది.

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా పేర్కొన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్‌లకు చెందిన ఒక అనుచరుడిని పిలిచి, నీవు ఫలాన, ఫలాన మైదాన ప్రాంతాలకు వెళ్ళి, అక్కడ ఉన్నటు వంటి ఖర్జూర చెట్ల వద్దకు చేరుకోని, ఆ చెట్లకు కుడి, ఎడమల వైపు ఎత్తుగా కనిపించిన ప్రాంతాన్ని త్రవ్వి, అక్కడ

లభించిన దానిని నా వద్దకు తీసుకరమ్ము అని సాగనంపారు. అనగా చెట్ల మొదలు వద్ద దాచిపెట్టిన దానిని తీసుకరమ్ము. ఆ తరువాత ఆ ఖజానకు వెల కట్టగా, 10వేల దినారులుగా తెలిసింది. ఒప్పంద ఉల్లంఘన కారణంగా వారి ఇద్దరికి మరణ శిక్ష విధించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను బానిసలుగా ప్రకటించడం జరిగింది.

మరొక కథనములో ఈ విధముగా గలదు. ఇది ఎంత వరకు నిజమో తరువాత ఆలోచించుదాం. మొత్తనికి మరొక కథనములో ఈ విధముగా గలదు. ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా పేర్కొన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి కినాను తీసుకరావడం జరిగింది. అతని వద్ద బనూ నజీర్ తెగకు చెందిన ఖజాన ఉన్నది. అతనిని ఆ ఖజాన గురించి అడుగగా, అతడు చెప్పడానికి నిరాకరించాడు. **(త్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 2, పేజి 86, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(షరఅ జర్కాని, సంపుటి 3, పేజి 266, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి సఅలబ అనే ఒక యూద వ్యక్తిని తీసుకరావడం జరిగింది. కొన్ని చోట్ల సఅయత్ బిన్ సల్లామ్ బిన్ అబూ హుఖైఖ్ అనే వ్యక్తిని పిలిచి అడిగినట్లుగా పేర్కొనడం జరిగింది. అందుకు ఆ వ్యక్తి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో " కినాన ప్రతిరోజు ఉదయం పాడుబడిన ప్రాంతంలో తిరగడాన్ని నేను చూశాను అని " చెప్పాడు. అప్పుడు దైవ ప్రవక్త (స) సఅలబ తో పాటు హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజిను మరి కొంత మంది ముసల్మానులను సఅలబ చెప్పిన చోటుకు పంపించారు. అక్కడ త్రవ్వి చూడగా వారికి ఆ ఖజాన లభించింది.

మరొక కథనములో కొంత ఖజానయే లభించిందికాని, పూర్తిగా లభించలేదు అని పేర్కొనడం జరిగింది. అయితే కినాన కూడ చెప్పడానికి నిరాకరించాడు. అందుకు దైవ ప్రవక్త (స) కినానకు శిక్ష విధించండి అని హజ్రత్ జుబైర్ రజికు ఆదేశించారు. హజ్రత్ జుబైర్ రజి ఒక చికుముకు రాయిని తీసుకవచ్చి అతని యదపై కొట్టారు. ఆ రాయి నుండి నిప్పు వస్తుంది. అతడు ప్రాణాలు విడుచు సమయంలో మిగిలిన ఖజాన ఎక్కడ ఉన్నదో చెప్పాడు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కినాను హతమార్చుటకు ముహమ్మద్ బిన్ మస్‌లమకు అప్పగించారు. అందుకు ముహమ్మద్ బిన్ మస్‌లమా తన సోదరుడైన మహ్‌మూద్ బిన్ మస్‌లమపై కినాన విసురురాయి వేసి హత్య చేసినందుకు ప్రతీకారంగా కినాను హతమార్చినారు.

మొత్తానికి హతమార్చడం జరిగింది. కాని ఘటనను పేర్కొనబడిన విధానం మాత్రం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వాభావిక ఉనికికి పూర్తి భిన్నముగా ఉన్నట్లుగా అనిపిస్తుంది. మరికొన్ని కథనాలలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదేశం మేరకు ఆ ఇద్దరు సోదరులను హతమార్చినట్లుగా గలదు. మరొక కథనములో కినానను ముహమ్మద్ బిన్ మస్‌లమా హతమార్చినట్లు గలదు. మరియు అతని సోదరుడిని బిషర్ బిన్ బరా రజిగారి కుటుంబ సభ్యులకు అప్పటించినట్లు, అతనిని కూడ బిషర్ బిన్ బరాఅ మృతికి ప్రతీకారంగా హతమార్చినట్లు గలదు. ఆపై దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి సంపదను వీరుల కుటుంబీకులకు అనుమతించారు. వారి భార్య పిల్లలను ఖైదీలుగా బంధించడం జరిగింది.

ఈ కథనము ప్రామాణికమైన జీవిత మరియు చారిత్రాత్మక గ్రంథాలలో గలదు. ఉదా॥ తారీఖే తిబ్రి, తారీఖుల్ ఖమీస్, తబ్ఖాతు ఇబ్నే సఅద్, కితాబుల్ మఘాజి వఖ్ది, సీరత్ ఇబ్నే హష్షామ్, సీరత్ ఇబ్నే ఇస్‌హాఖ్, సీరత్ హలబియ్యా, జర్కానీ వంటి వాటిలో గలదు. పై కారణం చేతనే కినాను హతమార్చినట్లు సునన్ అబూ దావూద్ వంటి హదీస్ గ్రంథాలలో కూడ గలదు. కాని కినాన మరణ శిక్షకు ఇతర విభిన్న కారణాలు ఉన్నట్లుగా తెల్పు మరికొన్ని కథనాలు కూడ గలవు. వాటి ద్వారా ఖజానను దాచిపెట్టినందుకే అతనిని చంపలేదనే విషయంకూడ తెలుస్తుంది. **(సీరత్ హలబియ్య సంపుటి 3, పేజి 62, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(కితాబుల్ మఘాజి, సంపుటి 2, పేజి 140, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(షరఅ జర్కాని సంపుటి 3, పేజి 265, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(సీరత్ ఇబ్నే హష్షామ్ పేజి 698, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(ఇమ్తిఅల్ అస్మాఅ సంపుటి 1, పేజి 315, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)( సునన్ అబూ దావూద్, కితాబుల్ ఖురూజు వల్ ఫిఇ వాలి ఇమాతరు బాబ్ ఫీ హుకు అర్జ ఖైబర్, హదీస్ సంఖ్య 3006)**

మొత్తానకి ఖైబర్‌కు చెందిన ఈ ఘటనను గూర్చి విమర్శకులు కూడ తమ పుస్తకాలలో పొందుపర్చుకున్నారు. ఆపై ఆరోపణలు చేయువారు తమ అలవాటు ప్రకారం ఇస్లాం మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర జీవితంపై ఆరోపణలు చేశారు. దైవ ప్రవక్త (స)కు ఆస్తులు, సంపదల ఆకాంక్ష ఉన్నట్లుగా చిత్రీకరించారు. అంతేగాకా నవూజు బిల్లాహ్ ఎన్నో విధాలుగా హింసించారని, బాధించారని తెలియజేయడానికి ప్రయత్నించారు. ఇక విమర్శకుల విషయానికి వచ్చినచో కనీసం విజ్ఞత, వివేకత వంటి వాటిని పరిగణలోకి కూడ తీసుకోలేదు. నిజానికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితం ఒక తెరిచిన పుస్తకం వలే అందరి ముందు ఉన్నది. వారు (స) యుద్ధం ప్రారంభించడానికి ముందే " జాగ్రతా! పిల్లలను హత్య చేయకూడదు, మహిళలను హత్య చేయకూడదు, అంతేగాకా అనవసరముగా చెట్లను కూడ నరకకూడదు " అని ఆదేశించేవారు. **(సహి బుఖారి, కితాబుల్ జిహాద్ వస్సిర్, బాబ్ ఖతలున్నిసాయి ఫిల్ హర్బ్, హదీస్ 3015)(సుననుల్ కబీర్ లిల్ బెహుఖీ, సంపుటి 9, పేజి 154, హదస్ 18665, మక్తబ్రషీద్)**

నిజానికి జంతువుల బాధలను చూసి తట్టుకోలేని వ్యక్తి మానవులపై ఏ విధముగా దౌర్జన్యం చేయగలరు.

అంతేగాకుండా కేవలం సంపదను సమకూర్చుకోవడం కోసం యుద్ధం చేసేవారని కూడ నిరాధారమైన ఆరోపణలు చేశారు. ఖైబర్ యుద్ధం విషయానికి వచ్చినచో దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మదీనా నుండి బయలుదేరుటకు ముందే "యుద్ధ సంపద ఆశతో లేదా ఆకాంక్ష తో ఎవ్వరైన రావాలనుకుంటే అలాంటి వారు మాతో రాకూడదు అని " ప్రకటించారు. **(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 115, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)** ఇందుకు చెందిన వివరాలు ముందే ప్రస్తావించడం జరిగింది.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శప్రాయమైన మరియు ఉన్నతమైన జీవితంను గూర్చి ఇలాంటి ఆరోపణలకు అవకాశం కల్పించు కథనాలు కనిపించినప్పుడు వాటిని క్షుణ్ణముగా పరిశీలించడం, సరైనవా, కావా? అని చూసుకోవడం ఎంతో న్యాయబద్ధత. ముందుగా ప్రతి హదీస్‌ను మరియు ప్రతి కథనాన్ని నిస్సందేహముగా గౌరవప్రదమైన దృష్టితో చూడాలి. ఒకవేళ ఆ అంశం ఏదేని వివరణ ఆశిస్తున్నచో దానిని విడమర్చి చెప్పాలి. ఏది ఏమైనప్పటికి ముందుగా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్రమైన జీవితం, వారి గౌరవానికే ముందు ప్రాధాన్యతను ఇవ్వాలి. దైవ ప్రవక్త (స) న్యాయం, ధర్మంనకు కట్టుబడి ఉండేవారు. సకల లోకాలకు కరుణాప్రపూర్ణుడు. వారి ఇట్టి సుగుణాలకు భిన్నమైన ఏ కథనము కూడ ఆమోదయోగ్యం కాదని గుర్తుంచుకోవాలి. వాస్తవానికి వందలాది, వేలాది అహ్‌దీస్‌లను, కథనాలను తరువాత కాలంలో ప్రజలు స్వయముగా కల్పించి చెప్పారని చరిత్రకారులు మరియు జీవిత రచయితలు ఎంతో స్పష్టముగా తెలియజేశారు. ఇది ఒక కుట్ర పూరితముగా జరిగిందని, ఇందులో యూదుల ప్రమేయం ఉన్నదనేది, వారే కల్పిత కథనాలను చేర్చినారనేది కూడ ఏకీభవించిన సత్యమే.

కినాన మరియు అతని సోదరుడి హత్యకు చెందిన ఘటనను గూర్చి మన రిసెర్చ్ టీం కూడ చాలా బాగా పరిశోధన చేసింది. కథనాలలో ప్రస్తావించబడిన అంశంనకు మరియు విమర్శకులు చేసిన ఆరోపణలకు తగిన సమాధానంను కూడ ఇచ్చింది. చాలా మంచి సమాధానం అది. వారు ఇలా తెలిపారు. ఈ ఘటనకు చెందిన అంతర్గత అంశాలే కథకులు వివిధ చోట్ల ప్రస్తావించునప్పుడు పొరపాటుకు గురైనారని తెల్పుచున్నాయి. వారు మర్చిపోతున్నారు. ఇతర అనేక విషయాలను ఆ ఘటన కథనాలతో కలుపుతున్నారు. ఒకవేళ ఇలాంటి ఏదైన ఘటన జరిగిన ఉండ వచ్చునని భావించినా కూడ దానిని ఎంతో పెద్దదిగా చేసి వాస్తవానికి భిన్నముగా ప్రస్తావించడం జరిగిందని చెప్పవచ్చును. ఉదా॥ యూదులతో ఒప్పందం జరిగిన తరువాత, అన్ని రకాల నిబంధనలు ఏర్పర్చుకున్నాక, ఒప్పంద పత్రం వ్రాసుకున్న తరువాత మరల ఏదో ఖజానను గూర్చి ప్రశ్నించడం వినడానికి విచిత్రముగా అనిపిస్తుంది. ఎందుకనగా ఒప్పందం ప్రకారంగా చూసినచో యూదులు కేవలం ఖైబర్‌లో వ్యవసాయం చేయడం తప్ప, మిగిలిన అన్నింటిపైన అన్ని రకాల అధికారములను, యాజమాన్య హక్కులను కోల్పోయారు. కథనాలలో పేర్కొన్నట్లుగా ఒకవేళ ఖజానయే లభించినచో ఆ ఖజానాను ఏమి చేశారు? అనే ప్రస్తావన లేదు. నిజానికి ఖైబర్‌లో లభించిన యుద్ధ సంపదను పంచిపెట్టన వివరాలు అన్నియు కూడ చరిత్ర కారులు మరియు జీవిత రచయితల గ్రంథాలలో పొందుపర్చబడ్డాయి. నెయ్యి, క్రొవ్వు, ఖర్జూరము, దుస్తువులు, సామాగ్రి, జంతువులు, భర్చీలు, బాణాలు, ఢాలులు, ఖడ్గాలు వంటి వాటి ప్రస్తావన గలదు. అంతేగాకి ఫలాన వ్యక్తికి ఇంత మొత్తంలో బంగారం, వెండి, వజ్రాలు, ఆభరణాలు లభించాయని ఎక్కడ కూడ ప్రస్తావించబడలేదు. పైగా అందుకు భిన్నముగా నిజానికి ఖైబర్ యుద్ధ సంపదలో ఎవరికి కూడ బంగారం, వెండి లభించలేదనియే పేర్కొనడం జరిగింది. ఇది బుఖారికి చెందిన కథనము.

ఖజాన కొరకు అన్వేషించడం జరిగినట్లుగా పేర్కొన్న కథనాలలో కూడ అనేక విభేదాలు, అనుమానాలు ఉన్నాయి. ఒక కథనములో కినానను అడిగినట్లుగా గలదు, మరొక కథనములో కినాన మరియు అతని సోదరుడు ఇద్దరిని పిలిచి అడిగినట్లుగా గలదు. మరొక కథనములో వారి ఇద్దరిని మరొక యూదుడు ప్రశ్నించినట్లుగా గలదు. మరొక కథనములో హుయ్యా యొక్క పిన్నాన్నను అడిగినట్లు గలదు. ఇలా అన్వేషించిన క్రమం సరైనదే అయినచో అప్పుడు చాలా మందిని శిక్షించవలసి ఉంటుంది. కాని కథనాల దృష్ట్యా చూసినచో కేవలం ఇద్దరినే అనగా కినాన మరియు అతని సోదరుడిని మాత్రమే శిక్షించడం జరిగిందని తెలుస్తుంది. మరికొన్ని కథనాలలో కేవలం కినాన ను మాత్రమే శిక్షించినట్లు గలదు. బుఖారిలోని కథనమును చూసినచో హజ్రత్ ఉమర్ రజి తమ ఖిలాఫత్ కాలంలో యూదులను

ఖైబర్ నుండి వెళ్ళగొట్టాలని నిర్ణయించుకున్నారు. ఆ సమయంలో హుజూర్ (రజి ) వద్దకు అబుల్ హుఖైఖ్‌కు కుమారుడు వచ్చాడు. బుఖారి విశ్లేషకులు అల్లామా ఇబ్నే హజర్ ఇలా లిఖించారు. కినాన సోదరుడు హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలం వరకు జీవించే ఉన్నాడు. పైగా వెళ్ళగొట్టేంత వరకు ఖైబర్‌లోనే నివాసం ఉన్నాడు. అందువలన అతని సోదరుడు శిక్షించబడ్డాడు అనే కథనము కూడ తప్పుడు కథనమే అని తేలిపోయింది. కొందరు జీవిత రచయితలు బుఖారికి చెందిన ఈ కథనాన్ని ఆధారం చేసుకొని కేవలం కినానకే మరణ శిక్ష విధించడం జరిగిందని పేర్కొన్నారు. **(ఫతహుల్ బారి, షరఅ సహి బుఖారి, హదీస్ 2730, సంపుటి 5, పేజి 411, ప్రచురణ ఖదీమి కుతుబ్ ఖాన)(సీరతున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం షబ్లీ, సంపుటి 1, పేజి 333, మక్తబ లాహొర్)(సహీ బుఖారి కితాబుల్ ముఘాజి బాబ్ ఘజ్వా ఖైబర్ హదీస్ 4234)**

మొత్తానికి ఇక్కడ ప్రస్తావించబడిన విషయాలన్నింటిని చూసినచో, వీటిలో ఉన్నటు వంటి విభేదాత్మక కథనాల కారణంగా అనగా ఖజానను పొందుటకు శారీరక పరమైన శిక్షను విధించిన ప్రస్తావన వలన అవన్నియు అనుమాన స్పదమైనవిగా నిర్ణయించడం జరిగింది. ఇలాంటి ఘటనను గూర్చి ప్రస్తావించిన కథనాలు ఏవైతో ఉన్నాయో వాస్తవానికి ఆ కథనాలు సరైనవి కావని చెప్పవచ్చును. ఈ క్రమంలోనే ఒక ప్రముఖ జీవిత రచయిత అల్లామా షబ్లీ నుఅమానీ గారు ఇలా వ్రాసారు. ఖైబర్ ఘటనలను గూర్చి జీవిత రచయితలు వ్రాస్తున్నప్పుడు ఒక తప్పుడు కథనాన్ని లిఖించారు. ఆ కథనాన్ని ఇతరులు కూడ అనేక పుస్తకాలలో పొందుపర్చడం వలన దానిని సరైనదిగా భావిస్తూ కథనాలలో ఒక కథనముగా పరిగణించసాగారు. అనగా ఎలాంటి విషయాన్ని దాచిపెట్టకూడదు అనే నిబంధనతోనే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యూదులకు శాంతిపరమైన స్వేచ్చను కల్పించారు. కాని కినాన బిన్ రబీఅ ఖజాన గూర్చి చెప్పడానికి నిరాకరించినందున దైవ ప్రవక్త (స) ఖజాన గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించుమని హజ్రత్ జుబైర్ రజికు ఆదేశించారు. హజ్రత్ జుబైర్ రజి చెకుముకు రాయితో కినాన యదపై చురకలు పెట్టసాగారు. అలా కినాన మృతి చెందు స్థాయికి చేరుకున్నాడు. చివరికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి మరణశిక్షను విధిస్తారు. యూదులందరిని బానిసలుగా చేసుకోవడం జరిగింది. ఈ కథనములో కినాన శిక్షించబడడం మాత్రమే నిజం. కాని ఆ మరణ శిక్ష ఖజాన గురించి చెప్పనందుకు కాదు, గతంలో కినాన మహ్మూద్ బిన్ మస్‌లమా రజిను హత్య చేశాడు. (అందుకు శిక్షించబడ్డాడు.) ఈ విషయాన్ని తిబ్రిలో ఎంతో స్పష్టముగా పేర్కొనడం జరిగింది. ఆ తరువాత దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కినానను ముహమ్మద్ బిన్ మస్‌లమాకు అప్పగించారు. వారు తన సోదరుడు మహ్మూద్ బిన్ మస్‌లమాను హత్యచేసినందుకు ప్రతీకారంగా కినానను హతమార్చినారు. ఈ కథనాన్ని తిబ్రి మరియు ఇబ్నే హష్షామ్‌లు ఇరువురు ఇబ్నే ఇస్‌హాఖ్‌ను ఆధారం చేసుకొని లిఖించారు. కాని ఇబ్నే ఇస్‌హాఖ్ పైన పేర్కొనబడిన ఏ కథకుడి పేరును పొందుపర్చలేదు. ముహద్దిసీన్‌లు రిజాల్ అనే పుస్తకంలో "దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన యుద్ధాలను గూర్చి ఇబ్నే ఇస్‌హాఖ్ యూదులను అడిగి కథనాలను ఏకం చేసేవారని" ఎంతో స్పష్టముగా వ్రాసారు. వారు చాలా కథనాలను యూదుల నుండి సేకరించారు. కావున ఈ కథనాన్ని కూడ ఆయా కథనాలలో ఒకటిగా భావించవలెను. యూదులు ఎన్నడు కూడ నిజాన్ని ప్రస్తావించరు. ఈ కారణం చేతనే ఇబ్నే ఇస్‌హాఖ్ ఆయా ఉల్లేకుల పేర్లను ఎక్కడ కూడ పొందుపర్చలేదు. ఖజాన గురించి తెలుసుకోవడం కోసం ఒక వ్యక్తిపట్ల కఠినముగా వ్యవహరించడం, చెకుముకు రాయితో గాయపర్చడం, కరుణాప్రపూర్ణుడైన దైవ ప్రవక్త వైభవానికి పూర్తి విరుద్ధం. విషం పెట్టిన వారినే క్షమించినటు వంటి, శిక్షించకుండా వదిలివేసినటు వంటి గొప్ప మనవతావాధి, కేవలం కొన్ని నాణెముల కోసం ఒకరిని నిప్పుతో కాల్చుమని ఆదేశించగలరా?. వాస్తవం ఏమిటనగా, ఎలాంటి ఒప్పంద ఉల్లంఘనకు పాల్పడకూడదు మరియు తప్పుడు ప్రచారం చేయకూడదనే షరతుతో కినానకు అభయాన్ని ఇవ్వడం జరిగింది. ఒక కథనములో ఒకవేళ అతడు ఒప్పంద ఉల్లంఘనకు పాల్పడినచో అతడు మరణశిక్షకు అర్హుడనని అంగీకరించినట్లు కూడ గలదు. మొత్తానికి కినాన ఒప్పంద ఉల్లంఘనకు పాల్పడ్డాడు. కావున అతనికి ఇచ్చిన అభయం రద్దు కాబడింది. గతంలో కినాన మహ్మూద్ బిన్ మస్‌లమాను హత్యచేశాడు కావున అట్టి హత్యకు ప్రతీకారంగా అతడు హతమార్చబడ్డాడు. అంతకు ముందు అతడు క్షమించబడ్డాడు. కాని అతడు మరొక చోట ఒప్పంద ఉల్లంఘనకు పాల్పడినందున ఆ కారణంతో అతడు శిక్షించబడ్డాడు. **(సీరతున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం షబ్లీ నుఅమాని, సంపుటి 1, పేజి 284-285, మక్తబ ఇస్లామీయ)**

నేటి కాలపు ఒక అహ్మదియ్య రచయిత సయ్యద్ బర్కాత్ అహ్మద్ గారు " రసూలే అక్రం మరియు హిజాజ్‌కు చెందిన యూదులు" అనే పుస్తకంలో ఇలా వ్రాసారు. ఎలాంటి ఆధారం లేకుండానే ఇబ్నే ఇస్‌హాక్ ఒక ఘటనను ప్రస్తావించాడు. ఆ ఘటన వాస్తవాలకు ఎంతో దూరంగా ఉన్నది. మొదటి అంశం, పద్ధతిని చూసినచో అది కూడ నిప్పుతో శిక్షించే విధానం పూర్తిగా ఇస్లాం బోధనలకు విరుద్ధం. రెండవది ఖైబర్ లో లభించిన మొత్తం యుద్ధ సంపదలో ఎక్కడ కూడ ఆ ఖజానాను పంచిపెట్టిన ఆధారాలు లేవు. కనీసం బైతుల్ మాల్‌లైన జమా చేసినట్లుగా కూడ ఎక్కడ కూడ ఎలాంటి కథనాలు లేవు. కేవలం ఇబ్నే ఇస్‌హాఖ్‌యే కాకుండా, అతి ప్రాచీనమైన రచయితల రచనలలో కూడ ఎక్కడ ఖైబర్ యుద్ధ సంపదలో డబ్బుగాని, బంగారంగాని, వెండి గాని లేదా ఆలాంటి విలువైన ఇతర ఆభరణాల ప్రస్తావన కూడ ఎక్కడ లభించలేదు. అన్ని కథనాలలో ఆహార ధాన్యాలు, దుస్తువులు, ఆయుధాలను గూర్చియే ప్రస్తావన గలదు. ఖైబర్ యుద్ధంలో దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా ఉన్నటు వంటి హజ్రత్ అబూ హురైరహ్ రజి కూడ " మేము ఖైబర్‌ను జయించాము కాని, మాకు యుద్ధ సంపదలో ఎలాంటి వెండి, బంగారం లభించలేదు " అని పేర్కొన్నారు.

**(రసూలే అక్రం (స) మరియు హిజాజ్‌కు చెందిన యూదులు, అనువాదం. పేజి 162-163, మక్తబ జామిఅ లిమిటెడ్ న్యూఢిల్లి)**

సారాంశమేమనగా, కినాన బిన్ రబీఅ హత్యచేయబడ్డాడు. కాని అతని హత్యకు గల కారణం ఒక ముస్లిం సైన్యాధ్యక్షుడిని హత్యచేయడం. కావున అతని ప్రతీకారం క్రింద కినాన హత్యచేయబడ్డాడు. ఇది అసలు వాస్తవం.

ఈ ఘటనల ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఈ ఘటనలలోనే దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం విషం ఇచ్చుటకు ప్రయత్నించిన ఒక యూద మహిళ ప్రస్తావన కూడ గలదు. దైవ ప్రవక్త (స)కు వ్యతిరేకముగా ఆమె ఈ కుట్ర పన్నింది. కాని అల్లాహ్ తాలా దైవ ప్రవక్త (స)ను కాపాడినాడు. ఇది కూడ పెద్ద సంఘటన. కావున తరువాత జుమా ప్రసంగంలో తెలియజేస్తాను. ఇన్షా అల్లాహ్.

ప్రస్తుతం ఒక మృతుడి విశిష్టతలను ప్రస్తావించుతాను. ఆ తరువాత వారి పరోక్ష జనాజ నమాజ్‌ను చదివించుతాను. ఈ ప్రస్తావన గౌ॥ షరీఫ్ అహ్మద్ సాహెబ్ కాల్వా గారి కుమారుడైన మాస్టర్ మన్సూర్ అహ్మద్ కాల్వా గారిది. వీరు ఆస్ట్రేలియాలో ఉండేవారు. కొన్ని రోజుల క్రితం వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. మృతుడు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి అనుచరులైన మరియు చహూర్ ప్రాంతానికి చెందిన క్రీ॥శే॥ చౌద్రీ సర్దార్‌ఖాన్ సాహెబ్ రజియల్లాహు తాలా అనుహు గారి మనుమడు. ప్రాథమిక విద్యను రాబ్వాలో పొందారు. బాల్యం నుండే ధార్మిక సేవ చేయు భాగ్యంను పొందారు. సింద్‌లో ఉన్నటు వంటి బషీరాబాద్‌లోని తాలీముల్ ఇస్లాం హైస్కూల్ నుండి ఉద్యోగ జీవనం ప్రారంభించారు. సుమారు 34 సంవత్సరాల పాటు బోధన లోనే గడిపారు. బషీరాబాద్‌లో కూడ వారి ధార్మిక సేవచేయు భాగ్యము లభించింది. ఖుద్దాముల్ అహ్మదియ్యకు చెందిన ఖాయిద్‌గా, జమాఅత్ సదర్‌గా, జూబ్లీ ఫండ్ సేకరులుగా సేవచేయు భాగ్యమును పొందారు. (పాకిస్తాన్‌కు చెందిన) హైదరాబాద్ జమాఅత్‌లో 18 సంవత్సరాలుగా జనర్నల్ సెక్రటరిగా సేవలందించు భాగ్యమును పొందారు. ఆ తరువాత 13 సంవత్సరాల పాటు హైదరాబాద్ జిల్లా మరియు ప్రాంతీయ అమీర్‌గా సేవలందించు భాగ్యమును పొందారు. వారు తమ ఉద్యోగ పనిని పూర్తి చేసుకొని నేరుగా మస్జిద్‌కు వచ్చేవారు. ఆ తరువాత మస్జిద్‌లో నుండి జమాఅత్ పన్నులన్నింటిని చక్కబెట్టేవారు. మఘ్రిబ్ నమాజ్ తరువాత ఇంటికి వెళ్ళేవారు. కొన్ని సందర్భాలలో ఇంకా ఆలస్యమయ్యేది.

ఖిలాఫత్ పట్ల అత్యంత అభిమానం ఉండేది. ప్రతి పిలుపుకు స్పందించేవారు. పేదల పెన్నిది, ఆతిథ్య స్వభావుడు, సానుభూతి పరుడు, దానగుణం కలవాడు. అనేక మంది బంధువుల పిల్లలను తమ ఇంట్లో పెంచుకొని వారికి విద్యను నేర్పించారు. వారి శిష్యులలో కొందరు మురబ్బీలు, డాక్టర్లు, ఇంజనీయర్లు దేశ విదేశాలలో వ్యాపించి ఉన్నారు. మృతుడు వసియ్యత్ చేశాడు. వారి జ్ఞాపకార్థం వారి భార్య, ఒక కుమార్తె, 5గురు కుమారులు ఉన్నారు.

మృతుడు ఇక్కడ లండన్‌లోని యు.కే అమీర్ సాహెబ్ గారి కార్యాలయములో సేవలందిస్తున్న ముబష్షిర్ అహ్మద్ సాహెబ్ గోందల్ గారి తోడిఅల్లుడు.

మృతుడి కుమారుడు ఉసామా ఇలా వ్రాసాడు. మా తండ్రిగారికి మస్జిద్ మరియు జమాఅత్ పట్ల దృఢ అనుబంధం కల్గి ఉండడాన్ని మాకు తెలివి వచ్చినప్పటి నుండి మేము చూస్తూనే వచ్చాము. మస్జిద్‌కు వెళ్ళకుండ బహుశా ఏదో ఒకసారి ఉండవచ్చు. క్రమం తప్పకుండా కార్యాలయంలో ఉండేవారు. ఏదైన తప్పని పరిస్థితి ఏర్పడినప్పుడు సెలువు తీసుకునేవారు కాని, మిగిలిన అన్ని రోజులు కార్యాలయంకు తప్పకుండా వెళ్ళేవారు. వీరు మస్జిద్‌లోనే కలుస్తారనే విషయం జమాఅత్ సభ్యులకు కూడ తెలిసేది. కేంద్రీయ బృంధ సభ్యులను చాలా ఎక్కువగా గౌరవించేవారు. సేవ చేసేవారు. ఆస్ట్రేలియాకు వలస వెళ్ళారు. పరిస్థితుల కారణంగా వలస వెళ్ళారు. అక్కడికి వెళ్ళిన తరువాత కూడ జమాఅత్ సేవలను కొనసాగించారు. ప్రతి ఆర్థిక పథకంలో ఆస్ట్రేలియా దేశ సభ్యుడిగానే కాకుండా పాకిస్తాన్ సభ్యుడిగా కూడ భాగస్వాములయ్యేవారు. ఆస్ట్రేలియాలో కూడ వారి స్నేహితులు చాలా ఎక్కువగానే ఉన్నారు. చాలా తొందరగా వీరు ప్రజలను తమ వైపు ఆకట్టుకునేవారు. ఆస్ట్రేలియాలోని ప్రాంతీయ జమాఅత్‌లో సెక్రటరి తాలీముల్ ఖుర్ఆన్‌గా, సెక్రటరి తర్బియత్ (శిక్షణా కార్యదర్శిగా) సేవలందించు భాగ్యము పొందారు. ఎంతో వినయంను, సేవా స్ఫూర్తిని కల్గి యుండేవారు. అల్లాహ్ తాలా మృతుడిని మన్నించుగాక! వారి వారసులకు వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును ప్రసాదించుగాకా!. (ఆమీన్).

# జుమా ప్రసంగము

అల్లాహ్ తఆలా అనుగ్రహం, ఉపకారం, శుభముల వలన హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింపజేసిన కరుణామయుడైన దైవం ఈ భవదీయుడి దుఆలను ఆమోదించి అంతర్గత, బహిర్గతల శుభములను ప్రపంచమంతట వ్యాపింపజేయునట్టి శుభ ప్రదమైన ఆత్మను పంపుదునని వాగ్దానం చేసెను.

---

1889వ సం॥ లో భవిష్యవాణి ప్రకారం నేను జన్మించినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చిహ్నము కోరుకున్నవారు బ్రతికే ఉన్నారు. నేను పెరుగుచున్న కొద్ది అల్లాహ్ తఆలా చిహ్నములు అధిక సంఖ్యలో బహిర్గతం కాసాగాయి. కావున ఈ చిహ్నము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవితంలో ఇస్లాంపై ఆరోపణలు చేయువారు, ఈ చిహ్నమును కోరుకున్న వారు ప్రాణాలతో ఉండగానే తప్పకుండా బహిర్గతం కావలసియుండెను. కావున బహిర్గతమయ్యెను.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 21 ఫిబ్రవరి 2025, ( 21 తబ్లీఘ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అహ్మదియ్య జమాఅత్ సభ్యులు ఫిబ్రవరి 20వ తేదిని ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి దినోత్సవంగా ప్రత్యేకముగా గుర్తుంచుకుంటారు. తమ తమ ప్రాంతాలలో ముస్లేహ్ మౌవూద్ దినోత్సవమును పురస్కరించుకొని సభలను నిర్వహించుకుంటారు. వాస్తవానికి నేను ఈ విషయాన్ని అనేక సందర్భాలలో ప్రస్తావించాను. అయినా కూడ నూతన అహ్మదీయులకు మరియు మన నవయువకులకు తెలియజేయుటకు మరల ప్రస్తావిస్తున్నాను. ముస్లేహ్ మౌవూద్ దినోత్సవం హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ గారి జన్మదినమును పురస్కరించుకొని జరుపబడదు. కేవలం భవిష్యవాణి పూర్తి అయినందు వలనే ఈ సభలను నిర్వహించుకోవడం జరుగుతుంది. ఇస్లాం వైభవాన్ని చాటి చెప్పుటకు, ఇస్లాం సత్యమును నిరూపించుటకు అల్లాహ్ తఆలా అందించిన దివ్యవాణి ఆధారముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ గారి జననమునకు మూడు సవంత్సరముల క్రితం ఈ భవిష్యవాణిని ప్రకటించారు. ఈ భవిష్యవాణిలో ఇస్లాం సేవకుడిగా ఒక వాగ్దత్త కుమారుని జననం గూర్చి శుభవార్తనివ్వడం జరిగింది. కావున శత్రువులకు ఒక చిహ్నముగా ఈ భవిష్యవాణిని పేర్కొన్నారు. నిన్న ఫిబ్రవరి 20వ తేదికి ఈ భవిష్యవాణి ప్రకటించి 134 సంవత్సరాలు పూర్తి అయినవి. గత వంద సంవత్సరాలకుపైగా ఇది ప్రకాశించు చిహ్నముగా పేరుగాంచినది. మొత్తానికి నేను చెప్పినట్లుగా ఈ భవిష్యవాణి ఆధారముగా జమాఅత్‌లలో సభలు నిర్వహించుకుంటారు. ఈ భవిష్యవాణిలో వాగ్దత్త కుమారుని గూర్చి తెల్పబడిన అనేక విశిష్టతలను గూర్చి సాధ్యమైనంత వరకు సభలలో ప్రసంగిస్తుంటారు. కాని ఈ ఒకటి రెండు గంటల సభలలో భవిష్యవాణిలో పేర్కొనబడిన ప్రత్యేకతలు, దాని ప్రాధాన్యత, అది పూర్తిగావించబడిన విధానమును గూర్చి పూర్తి స్థాయిలో ప్రసంగించడం సాధ్యం కాదు. సభలలో దానిని పూర్తి స్థాయిలో తెలుపలేనప్పుడు ఒక్క జుమా ప్రసంగంలో దాని కోణాలన్నింటిని ప్రస్తావించడం కూడ అసాధ్యమే. అందుకే నేను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హూ స్వయముగా వివరణాత్మకముగా తెల్పినటు వంటి ఆంశాల నుండి కొన్నింటిని మీ ముందు ప్రస్తావించాలని భావించాను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ తెలిపినటువంటి అంశాలను చదివినచో, విన్నచో ఒక ప్రత్యేక మాధుర్యం, భావన కల్గును. ఈ భవిష్యవాణి ఏ స్థాయి వైభవం కల్గియున్నదో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వాగ్దత్త కుమారుడి విషయంలో అది ఎంత గొప్పగా పూర్తిగావించబడిందో ఇటువంటి కొన్ని ఆధారాల ద్వారానే మనకు అర్ధమవుతుంది.

మొత్తానికి నేను ముందుగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పదాలలోనే భవిష్యవాణిని మరియు దాని వివరణను ప్రస్తావించెదను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ వ్యతిరేకులకు భవిష్యవాణి అంటే ఏమిటో తెలియజేస్తూ ముస్లేహ్ మౌవూద్‌ను గూర్చి తనకు అందిన భవిష్యవాణిని ఈ విధముగా ప్రకటించారు. “సర్వాధికారి, గౌరవోపేతుడు, అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి అయిన అల్లాహ్ (జల్ల షానహు వ అజ్జ ఇస్‌ముహూ) తన సువార్తవాణి ద్వార నన్ను ఇట్లు సంభోదించెను. నీవు నన్ను యాచించిన విధముగనే నేను నీకొక కరుణా ప్రపూర్ణ సంకేతమును ఇచ్చెదను. కనుక నేను నీ విన్నపములన్నింటిని ఆలకించితిని, నీ దుఆలన్నింటిని నా కరుణా స్వభావంతో ఆమోదించితిని, నీ ఈ ప్రయాణం అనగా హోషియార్‌పూర్ మరియు లుధ్యానా ప్రయాణమును నీ కొరకు శుభకరముగా చేసితిని. కనుక ఈశ్వరత్వం, దయానుగ్రహం, సామీప్యములతో కూడిన చిహ్నము నీకివ్వబడును. అనుగ్రహం, ఉపకార గుర్తు నీకు ప్రసాదించబడును. జయవిజేయ కృతార్ధ భాగ్యము నీకు లభించును. ఓ విజేయుడా, నీకు శాంతి చేకూరు గాకా! అల్లాహ్ ఇట్లు తెలిపెను. జీవితమును కోరువారు మరణ పిడికిలి నుండి విముక్తి పొందెదరు. సమాధులలో అణిగి ఉన్నవారు బయట పడుదురు. అతని ద్వారా ఇస్లాం ధర్మపు గొప్పదనము, అల్లాహ్ వాక్యముల విశిష్టత ప్రజలకు తెలియును. ఫలితముగా సత్య శుభములన్ని వెలువడును. అసత్యం తన సర్వ అశుభములతో పారిపోవును. ఫలితముగా ప్రజలు నేనే సర్వాధికారినని, కోరినది చేయగల సమర్ధుడనని గ్రహించెదరు. అనగా అల్లాహ్ సర్వాధి కారుడు, తనకు నచ్చినట్లు చేయును. నేను నీ వెంటే ఉన్నానని వారు నమ్ముదురు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. నేను నీ వెంటే ఉన్నానని వారు నమ్ముదురు. అల్లాహ్ ఉనికిని విశ్వసించని వారికి, మరియు దేవుని ధర్మమును, అతని గ్రంథమును, అతని పావనుడైన సందేశహరుడు ముహమ్మద్ ముస్తఫా (సల్లల్లాహు అలైహి వసల్లం)ను నిరాకరణ, హేళన దృష్టితో చూచు వారికి ఒక స్పష్టమైన సంకేతము లభించును. అపరాధుల దారి బహిర్గతమగును. కనుక నేను నీకు ఒక శుభవార్తనిస్తున్నాను.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | **“అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. ” (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

**దుఆ ఆశించువారు:** *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



ముఖ పర్చస్సు, పవిత్రత గల ఒక బాలున్ని నీకు ప్రసాదించెదను. ఒక మేధో మధస్సు గల సేవకుడు (బాలుడు) నీకివ్వబడును. ఆ బాలుడు నీ కణాలతో నీ కుటుంబములో నీ సంతానముగా జన్మించును. అతి సుందరుడు, పావనుడైన బాలుడు మీ అతిథిగా వచ్చును. అతని నామము అన్మవాయిల్, బషీర్ అని గలదు. అతనికి పరిశుద్ధ ఆత్మనివ్వబడును. అతడు మలిన రహితుడు. అతడు దైవ తేజస్సు గలవాడు. ఆకాశము నుండి వచ్చు అతడు శుభకరుడు. అతనికి తోడుగా అనుగ్రహం ఉండును. అతని రాకతోనే అది వచ్చును. అతడు ఆడంబరుడై, వైభవోపేతుడై, సుసంపన్నుడై ఉండును. అతడు ప్రపంచమునకు వచ్చి తన ప్రాణదాత నైజము, పరిశుద్ధాత్మ శుభములతో అనేకులకు రోగముల నుండి స్వస్థత కల్పించును. అతడు దైవోచ్చరుణుడు. ఎందుకనగా దేవుని దయ, అభిమానం అతనిని స్మరణోచ్చ వచనముగా పంపెను. అతడు గొప్ప మేధావి, వివేకవంతుడు. హృదయ గంభీరుడై, బాహ్యాంతర విద్యల ప్రావీణ్యుడై ఉండును. అతడు మూడును నాలుగు చేయును. (దీని అర్థం తెలియలేదని వారు (అలైహిస్సలాం) తెల్పిరి) సోమవారము రోజు అతి శుభప్రదమైన సోమవారమగును. మనస్సు మెచ్చిన కుమారుడు. అందరిని ఆకట్టుకునేవాడు. మజ్‌హరుల్ అవ్వలి వల్ ఆఖిరి, మజ్‌హరుల్ హఖ్ఖి వల్ ఆలాఇ కఅన్నల్లాహ నజ్జల మినస్సమాయి అతని అవతరణ చాలా శుభ ప్రదమైనదిగా, అల్లాహ్ మహత్యము బహిర్గతమగుటకు కారణమగును. ప్రకాశం వెదజల్లును. అల్లాహ్ తన సమ్మతమైన సువాసనతో అతనికి పరిపూర్ణతను నొసంగెను. మేము అతనిలో మా ఆత్మను వేయుదుము. దేవుని అండ అతనికి ఎల్లప్పుడు ఉండును. అతడు త్వరత్వరగా పెరుగును. బందీల విమోచనమునకు అతడు కారకుడగును. అతని కీర్తి భూమి అంచుల వరకు వ్యాపించును. జాతులు అతనితో శుభములు పొందును. అప్పుడు తమ ఆత్మ బిందువు ఆకాశము వైపునకు తీసుకోబడును. (వ కాన అమ్‌రన్ మఖ్‌జియ్యా .)

వాగ్దత్త కుమారుడి వివిధ ప్రత్యేకతలను, అంశాలను తెలియజేయునట్టి భవిష్యవాణి పదాలు ఇవి. అల్లాహ్ తాలాతో సంకేతమును యాచించుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు చేసినటువంటి ఏకాంత ప్రార్థనల వలన అల్లాహ్ తఆలా వారిపై దైవవాణిని అవతరింపజేసెను. నేను దానిని మీ ముందు ఇప్పుడే వివరముగా ప్రస్తావించాను. ఏకాంత ప్రార్థనల చిత్రమును వర్ణించుచూ, అందులో వారు అలైహిస్సలాం చేసిన దుఆలను, వాటి ఆమోదిత ఫలితముగా ముస్లేహ్ మౌవూద్‌ను గూర్చి అవతరించిన దైవవాణిని గూర్చి ప్రస్తావిస్తు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హూ ఇలా తెల్పిరి:

"నేటి నుండి పూర్తిగా 58 సంవత్సరాలకు పూర్వము" వీరు (రజి) ప్రసంగించు నాటికి ఆ భవిష్యవాణికి 58 సంవత్సరములు పూర్తి అయినవి. "దానికి నేటి నుండి 59వ సంవత్సరం ప్రారంభమగుచున్నది. ఫిబ్రవరి 20వ తేది 1886న హుష్యార్ పూర్ అనబడే ఈ నగరంలో" వారు (రజి) ఈ ప్రసంగంను హుష్యార్ పూర్‌లో ఇస్తున్నారు. వారిట్లనిరి. "హోష్యార్ పూర్ అనబడే ఈ నగరంలోని ఈ భవనంలో" వారు (రజి) నిలబడి ఉన్నటువంటి భవనం వైపు సంజ్ఞ చేస్తూ "నా వ్రేళు చూపుతున్నటు వంటి ఈ భవనంలో, ఈ భవనం కూడ ఆ కాలంలో తవీలా అనబడేది. అనగా అది నివాసముందునట్టి గృహము కాదు. అక్కడ మనుషులు నిరంతరంగా ఉండరు. అది ఒక సంపన్నుడి భవనాలలో ఒక భవనం. దానిని కొన్ని సందార్భలలో సేద తీర్చుకోవడం కోసం ఉపయోగించుకోవడం జరుగుతుంది. అప్పుడప్పుడు దానిలో అనుకోకుండ అతిథులకు విడిది చేస్తుంటారు. లేదా సామాగ్రిని దాచుటకు దానిని ఉపయోగిస్తారు. అవసరమొచ్చినప్పుడు అందులో పశు వులను కూడ బందిస్తారు. అది ఒక అదనపు భవనం, అదనపు గది." మరల వారు (రజి) ఇట్లనిరి. "ఖాదియాన్‌కు చెందిన ఒక అపరిచిత వ్యక్తి, అతనిని ఖాదియాన్ వాసులే సరిగా గుర్తించరు. ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకుల పట్ల ఉన్నటు వంటి ప్రజల వ్యతిరేకతను చూసి, తన ఆరాధ్యదైవంతో ఏకాంతంలో ప్రార్థనలు సల్పుటకు, అతని సహాయ సహకారములను యాచించుటకు వచ్చెను. 40 రోజుల వరకు ప్రజల నుండి దూరంగా ఉంటూ వారు తమ దేవునితో దుఆలు చేసుకొనిరి. 40 రోజుల దుఆల తరువాత వారికి ఒక చిహ్నామివ్వడం జరిగింది. ఆ చిహ్నామేమనగా, నేను నీతో చేసిన వాగ్దానాలను నెరవేర్చడమే గాకుండా నీ పేరును ప్రపంచ నలుమూలల వరకు వ్యాపింప జేయుదును. పైగా ఆ వాగ్దానములను ఎంతో వైభవముగా నెరవేర్చుటకు నేను నీకు ఒక కుమారుడిని ప్రసాదించెదను. అతడు కొన్ని ప్రత్యేక విశిష్టతలను కల్గియుండును. అతడు ఇస్లాంను ప్రపంచ నలుమూలల వరకు వ్యాపింపజేయును. దైవ గ్రంథ వాస్తవాలను ప్రజలందరికి తెలియజేయును. కరుణా మరియు దయానుగ్రహముల చిహ్నామగును. ఇస్లాం వ్యాప్తి కోసం అవసరమైనటు వంటి ధార్మిక, ప్రాపంచిక విద్యలు అతనికి అనుగ్రహించబడును. అదే విధముగా అతనికి అల్లాహ్ తఆలా సుధీర్ఘ వయస్సునిచ్చును. అలా అతడు ప్రపంచ నలుమూలలలో ప్రఖ్యాతి గాంచును."

నేడు అహ్మదియ్య జమాఅత్ ఉన్నటు వంటి దేశాలన్నింటిలో ఈ భవిష్యవాణి వైభవము, వారి గొప్ప కుమారుడి వైభవము ప్రఖ్యాతిగాంచినది. ఈ ప్రకటన ప్రచురించిన సమయంలో ఇదీ ఒక భవిష్యవాణియేనా?, నాకు ఒక కుమారుడు జన్మించునని ఎవరైనా ప్రకటన చేయవచ్చును అని వారి వ్యతిరేకులు ఆరోపించడం ప్రారంభించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి ఆరోపణలకు సమాధానం కూడ ఇచ్చారు. ఈ విషయమును ప్రస్తావిస్తు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ ఇలా తెల్పినారు. "ఈ ప్రకటన ప్రచురించినప్పుడు శత్రువులు నిందారోపణలు చేయడం ప్రారంభించారు. అందుకు 22 మార్చి 1886న వారు (అ) మరొక ప్రకటనను ప్రచురించారు. శత్రువులు ఈ విధముగా ఆరోపణలు చేశారు. నాకు ఒక కుమారుడు జన్మించును అని తెల్పునట్టి భవిష్యవాణిని ఏ విధముగా విశ్వసించాలి? ఆది నుండి ప్రజలకు కుమారులు జన్మించడం లేదా? కుమారుడు జన్మించని వ్యక్తులు ఎక్కడో ఒకరిద్దరు ఉంటారు. లేదా కొందరికి కేవలం అమ్మాయిలే జన్మిస్తారు. సాధారణముగా ప్రజలకు కుమారులు జన్మిస్తుంటారు. అలా జన్మించిన వారిని ఒక ప్రత్యేక చిహ్నాముగా ఎవరు కూడ ఎన్నడు ప్రకటించ లేదు. కావున ఒక వేళ మీ ఇంట్లో కూడ ఒక కుమారుడు జన్మించినచో అతని ద్వారా ప్రపంచములో దేవుని ఒక ప్రత్యేక చిహ్నాము బహిర్గతమగునని ఏ విధముగా నిరూపితమగును? ప్రజల ఈ ఆరోపణలకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్రాతపూర్వకముగా సమాధానమిస్తూ మార్చి 22 నాటి ప్రకటనలో, ఇది కేవలం భవిష్యవాణియే కాదు, ఇదొక గొప్ప ఆకాశ చిహ్నాము. కరుణా ప్రపూర్ణుడు, వైభవోపేతుడైన అల్లాహ్ కరుణా కటాక్ష, దయా స్వభావంలు గల హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యతను, వైభవమును తెలియజేయుటకు ఈ చిహ్నామును అవతరింపజేసెను అని తెల్పిరి.

మరల ఆ ప్రకటనలోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి:

అల్లాహ్ తఆలా అనుగ్రహం, ఉపకారం, శుభముల వలన హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింపజేసిన కరుణామయుడైన దైవం ఈ భవదీయుడి దుఆలను ఆమోదించి అంతర్గత, బహిర్గతల శుభములను ప్రపంచమంతట వ్యాపింపజేయునట్టి శుభ ప్రదమైన ఆత్మను పంపుదునని వాగ్దానం చేసెను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ మరల ఇట్లనిరి. విషయమేమనగా, ఒక వేళ వారు తమకు ఒక కుమారుడు జన్మించునని ప్రకటన చేసినను అది కూడ స్వభావరీత్యా ఒక భవిష్యవాణియే అనబడును. ఎందుకనగా ప్రపంచంలో ఒక వంతు జనాభ సంతానరహితముగా ఉంటుంది. సంఖ్యా పరముగా వారు ఎంత తక్కువగా ఉన్నప్పటికి అలాంటి

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA, TIFFIN, MEALS, CHICKEN-BIRYANI, FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

వారు మాత్రం ఉంటారు. మరొక విషయం ఏమిటనగా, వారు ప్రకటన చేసిన సమయానికి వారికి 50 సంవత్సరాల పైబడిన వయస్సు గలదు. 50 సంవత్సరాలు దాటిన తరువాత పిల్లలు జన్మించు పరంపర నిలిచిపోయిన జంటలు ప్రపంచములో వేల సంఖ్యలో ఉన్నాయి. అలా కాకుంగా కొందరు దంపతులకు కేవలం అమ్మాయిలే జన్మిస్తుంటారు. మరి కొందరు దంపతులకు మగ పిల్లలు జన్మించినప్పటికి ఆ పిల్లలు కొన్ని రోజులకే మరణిస్తుంటారు. ఇలాంటి అనుమానాలన్ని ఇక్కడ వ్యక్తమగును. మొదట గుర్తుంచుకోవలసిన విషయమేమనగా కుమారుడే జన్మించునని ప్రకటన చేయు శక్తి ఏ మానవునికి లేదు. అయినా కూడ వారు ఈ బలహీన ఆరోపణలను స్వీకరిస్తూ ఇలా సమాధానమిచ్చారు. కేవలం ఒక కుమారుడు జన్మించునని తెలుపడం భవిష్యవాణి కాదని అంగీకరించినను ఇక్కడ తలెత్తు ప్రశ్నేమిటనగా, కేవలం ఒక కుమారుడు జన్మించునని నేను ఎప్పుడు ప్రకటన చేశాను? నాకు ఒక కుమారుడు మాత్రమే జన్మించునని నేను ఎక్కడ ప్రస్తావించలేదు. దేవుడు నా దుఆలను ఆమోదించి అంతర్గత, బహిర్గతల శుభములను ప్రపంచమంతట వ్యాపింపజేయునట్టి శుభప్రదమైన ఒక ఆత్మను అవతరింపజేయునని వాగ్దానం చేశాడని తెలిపాను. నేను తెల్పినట్లు ఆ వాగ్దత్త కుమారుడు ప్రపంచ నలుమూలాలలో ప్రఖ్యాతి గడించాడని నేడు ప్రపంచం అందుకు సాక్ష్యంగా నిస్తున్నది. ఖాదియాన్ నుండి బయట ఏర్పాటు చేయబడిన జమాఅత్‌లు, భారతదేశం బయట ఏర్పడ్డ జమాతులు వారి సత్యమునకు నిదర్శనాలు. హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ కాలంలో ఎన్నో కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి. వాటి పరంపరయే, వారు ఏర్పాటు చేసిన వ్యవస్థీకరణ పరంపరయే నేటికి కొనసాగుచున్నది. ముస్లెహ్ మౌవూద్ తరువాతి కాలంలో అవతరింతురని కొందరు అభిప్రాయపడుచుండిరి, కొందరు ఆరోపణలు చేయుచుండిరి. వంద సంవత్సరాల తరువాత, రెండు వందల సంవత్సరాల తరువాత, మూడు వందల సంవత్సరాల తరువాత. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిహ్నమును ఎందుకు ఆశించారు? వారి కాలంలోనే ఎందుకు ఆ కుమారుడు జన్మించాలి? ఎందుకు ఆ చిహ్నము పూర్తి కావాలి? అనే విషయాలను గూర్చి హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (రజి) ఇలా సమాధానమిచ్చిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వారసులలో సుమారు మూడు, నాలుగు వందల సంవత్సరాల తరువాత ముస్లెహ్ మౌవూద్ జన్మింతురని కొందరు అభిప్రాయ పడుచున్నారు. ఇక్కడ కూడ వారసుల ప్రస్తావన గలదు. వారసులలో ముడూ నాలుగు వందల సంవత్సరాల తరువాత అవతరించును. ప్రస్తుత కాలంలో వారు అవతరించరు. కాని ఇలాంటి వారు దేవునికి ఎందుకు భయపడరో అర్థం కావడం లేదు. వారు భవిష్యవాణి పదములను ఎందుకు చూడడం లేదు, ఎందుకు అర్థం చేసుకోవడం లేదు. చిహ్నములను ప్రదర్శించు శక్తిని ఇస్లాం కోల్పోయిందని ఒక వైపు ఇస్లాంపై ఆరోపణలు చేస్తున్నారని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్రాస్తున్నారు. ఇస్లాం స్వచ్ఛమైనదే అయినచో చిహ్నములు ప్రదర్శించాలని ఈ క్రమంలోనే పండిత్ లేఖ్రామ్ ఆరోపణలు చేస్తున్నాడు, ఇస్లాం స్వచ్ఛమైనదే అయినచో చిహ్నములు ప్రదర్శించాలని ఇందర్‌మన్ ఆరోపణలు చేస్తున్నాడు. అందుకు వారు (అ) దైవ సన్నిధిలో మొకరిల్లుచూ, ఓ అల్లాహ్! చిహ్నములు ప్రదర్శించుమని కోరువారికి ఇస్లాం పట్ల సదాభిప్రాయమును ఏర్పడుటకు నీవు చిహ్నములను ప్రదర్శించుము, మురాదాబాద్‌కు చెందిన ఇందర్ మన్ వంటి వారికి ఇస్లాం పట్ల గౌరవాన్ని కల్గించుమని దుఆ చేసినప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ సన్నిధిలో ఈ విధముగా చేసినప్పుడు అల్లాహ్ తఆలా వారికి నేటి నుండి మూడు వందల సంవత్సరాలు గడిచిన తరువాత మేము నీకు ఒక కుమారున్ని అనుగ్రహిస్తాము, అతడు ఇస్లాం సత్యతకు నిదర్శకుడగును అని శుభవార్తనిచ్చాడని ఆరోపితులు అనగా ఆరోపణలు చేయువారు మనకు తెలిపినచో ప్రపంచములోని ఏ వ్యక్తి అయినా దీనిని సరైనదిగా భావించునా? ఇది చాలా మూర్ఖత్వ మనబడును. ఇది ఎలా ఉన్నదనగా ఒక వ్యక్తి దాహంతో తల్లడిల్లిపోతుండగా, ఒక వ్యక్తి ఇంటికి వెళ్ళి, మిత్రుడా! నాకు చాలా దాహం వేస్తుంది, దేవుని పేరుపై నాకు కొన్ని మంచి నీళ్ళు ఇవ్వమ ని అడుగగా, ఆ ఇంటి యజమాని అతనితో నీవు భయపడకుము, నేను అమెరికాకు ఉత్తరము వ్రాసాను. అక్కడి నుండి ఈ సంవత్సరము చివరలో అతి ప్రీతికరమైన పానీయం వచ్చును. వచ్చే సంవత్సరము నేను దానిని నీకు ఇచ్చెదను అని సమాధాన మిచ్చునా? ఏ పిచ్చి వాడు కూడ ఇలాంటి మాటలు మాట్లాడ లేడు. ఏ పిచ్చి వాడు కూడ ఇలాంటి సమాధానమును అల్లాహ్ మరియు అతని ప్రవక్తకు అంటగట్టడు. అలా ఇచ్చినచో ఇస్లాం యొక్క దేవుడు ప్రపంచానికి చిహ్నములను చూపించు శక్తిని కల్గి యున్నాడని ఇస్లాంను గూర్చి చేసిన వాగ్దానం అసత్యమైనది, నిరాధారమైనదని ఒక వేళ వారి వాగ్దానం నిజమైనదే అయినచో మాకు చిహ్నములు చూపమని పండిత్ లేఖ్రామ్, మున్ని ఇందర్‌మన్ మురాదాబాద్ మరియు ఖాదియాన్‌కు చెందిన హిందువులు కోరెదరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తఆలా సన్నిదిలో మోకరిల్లుతూ, ఓ అల్లాహ్! నీవు నీ కరుణా ప్రపూర్ణ చిహ్నమును చూపుము, నీవు నీ సర్వశక్తివంతమైన, సామీప్యతతో కూడిన చిహ్నమును నాకు చూపుము అని నేను నిన్ను వేడుకుంటున్నానని విన్నవించుకొనిరి. అలాంటప్పుడు ఈ చిహ్నము అతి తక్కువ సమయంలో బహిర్గతము కావలెను. అది కూడ ఈ చిహ్నమును చూపించుమని కోరినవారు ప్రాణాలతో ఉన్నప్పుడు బహిర్గతం కావలెను. కావున అలానే జరిగింది. 1889వ సం॥ లో భవిష్యవాణి ప్రకారం నేను జన్మించినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చిహ్నము కోరుకున్నవారు బ్రతికే ఉన్నారు. నేను పెరుగుచున్న కొద్ది అల్లాహ్ తఆలా చిహ్నములు అధిక సంఖ్యలో బహిర్గతం కాసాగాయి. కావున ఈ చిహ్నము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవితంలో ఇస్లాంపై ఆరోపణలు చేయువారు, ఈ చిహ్నమును కోరుకున్న వారు ప్రాణాలతో ఉండగానే తప్పకుండా బహిర్గతం కావలసి యుండెను. కావున బహిర్గతమయ్యెను. ఇది చాలా ముఖ్యమైన విషయం. ఈ భవిష్యవాణి యొక్క ఉద్దేశం ఏమిటనే విషయం మనకు తెలియాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవితంలోనే పూర్తి కావలసిన అవసరం ఏమిటి? అనే విషయాలను నేను సంక్షిప్తముగా మీ ముందు ఇప్పుడు ప్రస్తావించాను. వారి కుమారుడి రూపంలో, అనగా వారి శారీర, రక్త సంబంధిత కుమారుడి రూపంలో, శారీరకంగా వారు (అ) తండ్రి అయినటు వంటి కుమారుడి రూపంలో ఈ చిహ్నము ఎందుకు పూర్తి కావలసి యుండెను అనే విషయాలను గూర్చి ఒక చోట వారు (రజి) ఇలా తెల్పిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం 20 ఫిబ్రవరి 1886 నాటి ప్రకటనలో ఈ విధముగా తెల్పినారు:

"అల్లాహ్ తఆలా నాకు తెలిపిన విషయమేమనగా, ప్రపంచము ముందు ప్రకటించిన ఈ భవిష్యవాణికి చాలా లక్ష్యములు గలవు. ముందుగా ఈ భవిష్యవాణి లక్ష్యమేమనగా, జీవితమును కోరువారు మరణ పిడికిలి నుండి విముక్తి పొందెదరు. సమాధులలో అణిగి ఉన్నవారు బయట పడుదురు. అనగా ఆధ్యాత్మిక పరంగా మరణించినవారి ప్రాణాలు మరల పురుడు పోసుకోవలెను. ఒకవేళ ఈ భవిష్యవాణి 400ల సంవత్సరాల తరువాత పూర్తి కావలసియున్నచో" వారు మిక్కిలి వివరణ తెలుపుచున్నారు. "దాని అర్థం నేను భవిష్యవాణి ఎందుకు చేశాననగా, నేడు జీవితమును కోరువారు నిస్సందేహముగా మరణించవచ్చును. 400ల సంవత్సరాల తరువాత వారికి జీవితాన్ని ప్రసాదించబడును. ఈ వాక్యము వినడానికే హాస్యాస్పదంగా, తప్పుగా ఉన్నది. మరల వారిట్లు తెల్పిరి. ఈ ఏకాంత ప్రార్థన చేయవలసి వచ్చిన అవసరమేమనగా, ఇస్లాంను వ్యతిరేకించువారి జీవితంలోనే అల్లాహ్ తఆలా

| | |
|---|---|
| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| | |
|---|---|
| **అహ్‌దీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

ఒక చిహ్నమును ప్రదర్శించవలెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిమలను తిరస్కరించువారికి నేడు కూడ అల్లాహ్ తఆలా ఇస్లాం మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సహాయం కొరకు తన చిహ్నములను ప్రదర్శించుననే ఒక తాజా మరియు అద్భుతమైన నిదర్శనం లభించాలి. ఈ భవిష్యవాణి లక్ష్యము, ఉద్దేశమును తెలియజేయునట్టి దైవవాణి పదాలు ఈ విధముగా గలవు.

అల్లాహ్ ఇట్లు తెలిపెను: జీవితమును కోరువారు మరణ పిడికిలి నుండి విముక్తి పొందెదరు. సమాధులలో అణిగి ఉన్నవారు బయటపడుదురు. కావున ఒకవేళ ముస్లేహ్ మౌవూద్ మూడు, నాలుగు వందల సంవత్సరాల తరువాత అవతరించునని భావించేవారి భావనలను సరైనవిగా భావించినచో పై వాక్యము యొక్క భావము ఈ విధముగా ఉండును. ఈ భవిష్యవాణి మొదటి లక్ష్యమేమనగా, నేడు జీవితమును కోరువారిని చనిపోనివ్వము, నాలుగు వందల సంవత్సరాల తరువాత వారి వారసులలో కొందరికి జీవితాన్ని ప్రసాదించెదము .అని తెలియ జేయుటకే అని తెల్పినచో ఎవరైన ఈ వాక్యమును ఒప్పుకొందురా?. ఈ భవిష్యవాణి రెండవ లక్ష్యమేమనగా, తద్వారా ఇస్లాం ధర్మపు గొప్పదనము తెలియవచ్చును. మరియు అల్లాహ్ వాక్యముల విశిష్టత ప్రజలపై బహిర్గతమగును. ఈ వాక్యము ద్వారా ఆ కాలంలో ఇస్లాం ధర్మపు గొప్పదనము ప్రజలకు తెలియలేదు. అదే విధముగా అల్లాహ్ వాక్యముల విశిష్టత ఆ కాలం ప్రజలపై బహిర్గతం కాలేదు అని స్పష్టముగా తెలుస్తుంది. కాని ఇక్కడ ఏమని చెప్పుకోవడం జరుగుతుందనగా, ఈ భవిష్యవాణిని అల్లాహ్ తాలా ఎందుకు అవతరింప జేశాడనగా, ఇస్లాం ధర్మపు గొప్పదనము మరియు అల్లాహ్ తాలా వాక్యముల విశిష్టతల నేటి నుండి మూడు వందల సంవత్సరాల తరువాత లేదా నాలుగు వందల సంవత్సరాల తరువాత ఇప్పుడు ఉన్నటు వంటి ప్రజలందరు మరణించిన తరువాత, వారి కుమారులు మరణించిన తరువాత, వారి కుమారుల కుమారులు మరణించిన తరువాత ప్రజలపై బహిర్గతమగును. అప్పుడు పండిత్ లేఖ్రామ్ ఉండడు, మున్ని అందర్ మన్ మురాదాబాద్ ఉండడు, వారి పిల్లలు ఉండరు, వారి పిల్లల పిల్లలు కూడ ఉండరు. అలాంటి సమయంలో ఇస్లాం ధర్మపు గొప్పదనము, అల్లాహ్ వాక్యముల విశిష్టత ప్రజలపై బహిర్గతమగును. ఇలాంటి అర్థాన్ని ఏ వ్యక్తి అయినా అంగీకరించునా?, వారికి ఏమైన బుద్ధి ఉ ందా? చెప్పండి.

మరల ఈ భవిష్యవాణి యొక్క మూడవ లక్ష్యమును వారు అనగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఈ విధముగా తెల్పినారు. ఫలితముగా సత్యము తన శుభములన్నింటితో వెలుగొందును, అసత్యం తన సర్వ అశుభములతో పారిపోవును. ఈ వాక్యపు అర్థము కూడ స్పష్టముగా ఉ న్నది. సత్యము ఆ కాలంలో బలహీనముగా ఉన్నది, అసత్యము ఆధికత్యను కల్గియున్నది. కావున అల్లాహ్ తాలా కోరునదేమనగా, విజ్ఞాన, వివేక పరంగా ఇస్లాం శత్రువులపై విజయం సాధించవలెను. ఇస్లాం సత్యమైనదని, దానికి భిన్నముగా ఉన్నటువంటి ఇతర ధర్మాలన్ని అసత్యమైనవనే విషయాన్ని ప్రజలు విశ్వసించడం అనివార్యము కావలెను.

ఈ భవిష్యవాణి నాలుగవ లక్ష్యమును ఈ విధముగా తెలియజేయడం జరిగింది. ఫలితముగా ప్రజలు నేనే సర్వాధికారుడినని, కోరినది చేయగల సమర్థుడనని గ్రహించెదరు. ఇప్పుడు ఇక్కడ ఆలోచించవలసిన విషయమేమనగా, ఒకవేళ మూడు వందల సంవత్సరాల తరువాత లేదా నాలుగు వందల సంవత్సరాల తరువాత ఇస్లాం యొక్క దేవుడు సర్వశక్తివంతుడని అనివార్యముగా విశ్వసించుటకు చిహ్నమును ప్రదర్శించునని తెల్పినచో అట్టి స్థితిలో ప్రజలు ఏ విధముగా దేవుడు సర్వశక్తివంతుడని అర్థంచేసుకోగలరు. ఇలాంటి భవిష్యవాణికి లేఖ్రామ్ ఎందుకు ప్రాముఖ్యతనిచ్చును?. ప్రస్తుతం ఇస్లాం ధర్మముపై ఆరోపణలు చేయువారు, రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మహిమలను తిరస్కరించువారు ఇస్లాం ఒక సజీవ ధర్మమని ఏ విధముగా నమ్మగలరు?. మీరు నాలుగు వందల సంవత్సరాల తరువాత దేవుడు సర్వశక్తివంతుడని విశ్వసించెదరని చెప్పినచో వారిపై ఏ విధముగా విజయం సాధించగలము?. నాలుగు వందల సంవత్సరాల తరువాత పూర్తికాబోయే భవిష్యవాణి ద్వారా వారు అల్లాహ్ తాలా సర్వాధికారి అని ఎలా నమ్మగలరు?. నాలుగు వందల సంవత్సరాల తరువాత ఇలా జరుగుతుందని చెప్పే మీ మాటల గారడిని మేము నమ్మబోము, ఇలా ఎవరైన చెప్పగలరు, మన కన్నుల ముందు చిహ్నమును ప్రదర్శించి, ఇస్లాం దైవం సర్వశక్తివంతుడని నిరూపించినప్పుడే మేము నమ్మగలమని వారు సమాధానమిచ్చెదరు. కావున ఈ చిహ్నము కూడ వారి జీవితంలోనే పూర్తికావలసి యుండెను.

ఈ భవిష్యవాణి ఐదవ లక్ష్యమును ఈ విధముగా తెలియజేయడం జరిగింది. ఫలితముగా నేను నీ వెంటే ఉన్నానని వారు నమ్ముదురు. అనగా అల్లాహ్ తాలా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వెంటనే ఉన్నాడని అర్థం. ఒకవేళ ఈ భవిష్యవాణి నాలుగు వందల సంవత్సరాల తరువాత పూర్తి కాబోవుచున్నచో అల్లాహ్ తాలా మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వెంట ఉన్నాడని ఆనాటి ప్రజలు ఏ విధముగా నమ్మగలరు. ఆరవ లక్ష్యము ఈ విధముగా గలదు. అల్లాహ్ ఉనికిని విశ్వసించని వారికి, మరియు దేవుని ధర్మమును, అతని గ్రంథమును, అతని పావనుడైన సందేశహరుడు ముహమ్మద్ ముస్తఫా (సల్లల్లాహు అలైహి వసల్లం)ను నిరాకరణ, హేళన దృష్టితో చూచు వారికి ఒక స్పష్టమైన సంకేతము లభించును. ఈ వాక్యపు అర్థము ఈ విధముగా ఉండును. నా కాలంలో ఇస్లాం ధర్మమును తిరస్కరించువారు అనగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలము, వారి ముందు నేను ఈ భవిష్యవాణిని చేయుచున్నాను. కావున వారికి ఇస్లాం ధర్మపు సత్యతపై ఒక స్పష్టమైన సంకేతము, అది కూడ నాలుగు వందల సంవత్సరాల తరువాత లభించును. అప్పటికి ప్రస్తుత కాలపు ప్రజలు, వారి పిల్లలు, వారి పిల్లల పిల్లలో నుండి ఎవరు ప్రాణాలతో ఉండరు. ఇది ఏమైన వివేకవంతమైన విషయమేనా?. ఈ భవిష్యవాణి ప్రకటన ఏడవ లక్ష్యమును వారు ఈ విధముగా తెలిపిరి. అపరాదుల దారి బహిర్గతమగును. వారు అసత్యులని తెలియును. నాలుగు వందల సంవత్సరాల తరువాత జన్మించే వారికి గతంలో ఉన్నవారు అబద్ధమాడారు, వారు అపరాదులు అనే విషయం ఏ విధముగా తెలుస్తుంది. కావున ఈ భవిష్యవాణి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సంతానంలోనే పూర్తి కావలసి యుండెను. భవిష్యవాణి పదాలు కూడ అందుకు అనుగుణముగానే ఉన్నాయి. ఆ బాలుడు నీ కణాలతో నీ కుటుంబములో నీ సంతానముగా జనించును. తదుపరి సంతానం నుండి కాదు. మీ కుమారుడిని గూర్చియే గలదు. ఈ భవిష్యవాణి ఎంతో వైభవోపేతముగా పూర్తి అయినది. 52 సంవత్సరాల వరకు హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ గారి ఖిలాఫత్ ఒక ప్రకాశవంతమైన ఉజ్వల సంకేతముగా ప్రపంచముపై ప్రాచుర్యం పొందినది. వారి విజ్ఞానం, వివేకతలను పరులు కూడ కొనియాడారు. వాటి వివరణలు జమాఅత్ లెటరేచర్‌లో గలదు. వాటిని ప్రస్తావించినచో చాలా సమయం పట్టును.

హ్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సాని నేను ముస్లేహ్ మౌవూద్ నని ప్రకటించుకొనుచూ, వారు ప్రకటించలేదని వారిపై ఆరోపణలు కూడ చేశారు. 1944వ సంవత్సరంలో వారు ప్రకటించుకున్నారు. ప్రకటన చేయు సమయంలో వారు ఇలా తెల్పిరి. నేను ప్రకటిస్తున్నాను, దేవునిపై ప్రమాణంచేసి నేనే ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణికి నిదర్శనమని ప్రకటిస్తున్నాను. అల్లాహ్ తాలా నన్నే ఆ భవిష్యవాణులకు అనుగుణముగా అవతరింపజేసెను. అవతరించవలసిన ఒక వాగ్దాతను గూర్చి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు తెల్పిరి. నేను మోసం చేస్తున్నానని భావించువారు, లేదా ఈ విషయంలో అబద్ధముమాడుచున్నానని, తప్పుడు ప్రకటనలు చేస్తున్నానని భావించువారు నావద్దకు వచ్చి నాతో ముబాహిలా చేయగలరు. లేదా అల్లాహ్ తాలా శిక్షపై ప్రమాణం చేసి, నేను తప్పుడు ప్రకటనలు చేస్తున్నానని అల్లాహ్ తాలా అతనికి చెప్పినట్లు ప్రకటన చేయాలి. అప్పుడు అల్లాహ్ తాలా స్వయముగా ఆకాశ సంకేతాల ద్వారా సత్యవంతులెవరు?, అసత్యవంతులెవరు? అని తీర్మాణం చేయును. వ్యతిరేకులలో ఎవరు కూడ ఈ పోటికి ముందుకు రాలేదు. జమాఅత్ నుండి వేరైన వారు కూడ ధైర్యం చేయలేకపోయారు. ఒకవేళ వారు తెల్పినచో, ఒకవేళ స్వప్నం నిజమైనదని వారు చెప్పినచో మిస్రిగారు చెప్పినట్లుగా కొందరు మార్గభ్రష్టులైనారు. దాని వాస్తవికతను గూర్చి ఒక వ్యాసంను వ్రాయగలరు. నేను వారి వ్యాసానికి సమాధానమునిచ్చెదను. ఒకవేళ వారు ఈ పోటిలో పాల్గొన్నచో వారు ఎంతగా అవమానించ బడుదురనగా చాలా కాలం వరకు వారు సిగ్గుతో తలదాచుకుందురని నేను నమ్ముచున్నాను. మొత్తానికి అల్లాహ్ తాలా అనుగ్రహం మరియు అతని కృపానుసారం పూర్తి

కావాలని ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఆ భవిష్యవాణిని గూర్చి అల్లాహ్ తాలా తన దైవవాణుల, ప్రకటనల ద్వారా నా ఉనికి ద్వారానే ఆ భవిష్యవాణి పూర్తి అయినదని నాకు తెలిపెను. ఇప్పుడు ఇస్లాం శత్రువులపై అల్లాహ్ తాలా ఒక సంపూర్ణ విజయాన్ని ప్రసాదించెను. ఆపై ఇస్లాం స్వచ్ఛమైన ధర్మమని, ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని సత్యప్రవక్తయని, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దేవుని సత్యదూతయని, ఇస్లాంను వ్యతిరేకించువారు అసత్యులని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యవంతుకాడని పలుకేవారు అసత్యుతలని వారిపై స్పష్టపరిచెను. అల్లాహ్ తాలా ఈ గొప్ప భవిష్యవాణి ద్వారా ఇస్లాం మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతకు ఒక సజీవ నిదర్శంను ప్రజల ముందు ప్రవేశపెట్టినాడు. మరల వారిట్లనిరి. 1886లో నేటి నుండి పూర్తిగా 58 సంవత్సరాలకు ముందు తనకు తొమ్మిది సంవత్సరాలలో ఒక కుమారుడు జన్మించునని, అతడు త్వరత్వరగా పెరుగునని, ప్రపంచ నలుమూలలలో ప్రాచుర్యం పొందునని, అతడు ఇస్లాం మరియు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పేరును ప్రపంచంలో వ్యాపింపజేయునని, అతడు అంతర్గత, బహిర్గత విద్యలలో ప్రావీణ్యుడగునని, అతడు అల్లాహ్ మహత్యము బహిర్గతమగుటకు కారణమగునని, అతడు దేవుని ఈశ్వరత్వం, అతని దయానుగ్రహం, అతని సామీప్యములతో కూడిన ఒక చిహ్నమగునని ప్రకటించుకు ఏ వ్యక్తి సహసించును. ఏ మానవుడు కూడ తనవైపు నుండి ఈ సందేశమును ప్రపంచానికి తెలియపర్చలేడు. దేవుడే ఈ సందేశము నిచ్చెను. ఆ దేవుడే ఆ భవిష్యవాణిని పూర్తిచేసెను. హుజూర్ తన గురించి తెల్పుచూ ఇతడు ప్రాణాలతో ఉండునని, సుదీర్ఘ జీవితంను పొందునని డాక్టర్లకే నమ్మకం లేకుండా ఉన్న ఒక వ్యక్తి ద్వారా ఆ భవిష్యవాణిని అల్లాహ్ తాలా పూర్తి చేసెను. అనగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ గారి బాల్యపు ఆరోగ్యంను చూసి ఇతడు ప్రాణాలతో ఉండునో లేదో అనే అనుమానం డాక్టర్లకే కల్గింది. మొత్తానికి మరల వారు తమను గూర్చి ఇలా తెల్పినారు. బాల్యంలో నా ఆరోగ్యం చాలా ధయనీయంగా ఉండేది. ఒక సమయంలో డాక్టర్ మిర్జా యాకూబ్ భేగ్ గారు నా గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారికి ఈ బాలుడికి క్షయ అంటుకున్నది, కావున ఇతనిని పర్వత ప్రాంతాలకు తీసుకవెళ్ళాలని సూచించిరి. ఫలితముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నన్ను షీమ్లాకు పంపించారు. కాని నేను అక్కడి వెళ్ళిన తరువాత చాలా చిన్నబోయి కూర్చునేవాడిని. అందుకే త్వరగా తిరిగి వచ్చాను. మొత్తానికి ఒక్కరోజు కూడ ఆరోగ్యం సరిగాలేని వ్యక్తిని అల్లాహ్ తాలా సజీవంగా ఉంచాడు. అతని ద్వారా తన భవిష్యవాణులను పూర్తి చేసుకోవడం కోసం మరియు ఇస్లాం మరియు అహ్మదియ్యత్ సత్యతకు ఒక నిదర్శనాన్ని ప్రజల ముందు ప్రవేశపెట్టుటకే అతనిని సజీవంగా ఉంచాడు. ఆ వ్యక్తికి ప్రాపంచిక విద్యలేవి తెలియవు. అయినా కూడ అల్లాహ్ తాలా తన అనుగ్రహంతో, దేవదూతలను నాకు విద్యాబుద్ధులు నేర్పించడం కోసం పంపినాడు. ఏ మానవుని ఊహకందని పవిత్ర ఖుర్ఆన్ అర్థాలను అతడు నాకు నేర్పించెను. దేవుడు నాకు అనుగ్రహించిన విద్య, నా చాతిలో వెలిచిన ఆధ్యాత్మిక చెలిమ ఊహాగానాలు, అంచనాలతో కూడినవి కావు, అవి ఒక ఖచ్చితమైన, నమ్మకమైన విద్యలు. ఒకవేళ ఈ ప్రపంచములో ఎవరైన దేవుని నుండి పవిత్ర ఖుర్ఆన్ బోధనలు నేర్చుకున్నానని ఎవరైన వాగ్దానం చేసినచో నేను ఎల్లప్పుడు అతనితో పోటి పడుటకు సిద్ధముగా ఉన్నానని ప్రపంచానికి చాలెంజ్ చేస్తున్నాను. ఆ కాలంలో వారు ఇలా చాలెంజ్ చేశారు. మరల వారిట్లనిరి. కాని నాకు తెలిసిన విషయమేమనగా, నేడు ప్రపంచములో కేవలం నాకు తప్ప అల్లాహ్ తాలా మరెవరికి పవిత్ర ఖుర్ఆన్ బోధనలను నేర్పలేదు. అల్లాహ్ తాలా నాకు పవిత్ర ఖుర్ఆన్ బోధనలను నేర్పినాడు. నేటి కాలంలో ప్రపంచానికి పవిత్ర ఖుర్ఆన్ బోధనలను నేర్పుటకు నన్ను ఉపాధ్యాయుడిగా నియమించినాడు. నేను ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు పవిత్ర ఖుర్ఆన్ పేరును ప్రపంచ నలుమూలలలో వ్యాపింపజేయుటకు మరియు ఇస్లాంతో పోటి పడు ప్రపంచ అసత్యధర్మాలన్నింటిని శాశ్వతముగా ఓడించుటకు అల్లాహ్ తాలా నన్ను ఎన్నుకొనెను. ప్రపంచం ఎంత ప్రయత్నించినను, తన శక్తి యుక్తులన్నింటిని ఏకం చేసుకున్నను, క్రైస్తవ చక్రవర్తులు, వారి రాజ్యాలు అన్ని కలిసినను, యూరప్ మరియు అమెరికాలు ఏకమైనను, సంపన్న దేశాలన్ని, అగ్రరాజ్యాలన్ని ఏకమై శక్తులను కూడగట్టుకున్నను, వారందరు కలసి నన్ను నా లక్ష్యములో అపజేయుడిని చేయాలని ప్రయత్నించినను వారు నాముందు పరాజెయులగుదురని నేను దేవునిపై ప్రమాణం చేసి చెబుతున్నాను. దేవుడు నా దుఆలు, నా ప్రణాళికల ముందు వారి ఎత్తులను, పన్నాగాలను నామరూపాలు లేకుండా చేయును. చివరికి దేవుడు నా ద్వారాగాని, నా శిష్యుల ద్వారాగాని, నన్ను అనుసరించు వారి ద్వారా గాని ఆ భవిష్యవాణి సత్యతను నిరూపించుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరు వలన లేదా కీర్తి వలన ఇస్లాం గౌరవాన్ని తప్పక నిలబెట్టును. ఇస్లాం ధర్మము తన పూర్తి వైభవముతో ప్రపంచములో స్థిరపడనంత వరకు మరియు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని ప్రపంచీకులు అజేయుడైన ప్రవక్తని విశ్వసించనంత వరకు అతడు ప్రపంచమును వదిలిపెట్టడు.

ఇది ఒక సాధారణ ప్రకటన కాదు. నేను తెల్పినట్లుగా వారి 52 సంవత్సరాల ఖిలాపత్ కాలం, అందులోని ప్రతి రోజు ఆ ప్రకటన వైభవాన్ని బహిర్గతం చేస్తుంది. మరల వారిట్లనిరి. ఓనా మిత్రులారా!. నాకు గౌరవం దక్కాలని నేను ఏనాడు కోరుకోలేదు. అల్లాహ్ నాకు తెలియజేయనంత వరకు నేను ఇంకా బ్రతుకుతాననే నమ్మకం నాకులేదు. నా వయస్సు పెరుగాలని నను కోరుకోవడం లేదు. దేవుని అనుగ్రహంపై నాకు నమ్మకం గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఇస్లాం గౌరవ స్థాపనలో మరియు ఇస్లాంను మరల స్థిరపర్చుటలో, క్రైస్తవంను అణిచివేయుటలో నేను గతంలో చేసిన పనులు, రాబోవు కాలంలో చేయబోవు పనులు ఒక గొప్ప స్థానంను కల్గి ఉండుననే నమ్మకం, విశ్వాసం నాకుగలదు. షైతాన్ తలను అణగత్రొక్కునట్టి, క్రైస్తవంను నామరూపాలు లేకుండా చేయునట్టి పాదాలలో ఒక పాదం నాది కూడ ఉండును. ఇన్షా అల్లాహ్ అని వారు అనిరి. ఈ సత్యాన్ని నేను ఎంతో స్పష్టముగా ప్రపంచము ముందు ప్రస్తావించుచున్నాను. ఇది భూమ్యాకాశముల దేవుని వాక్కులలోని ఒక వాక్కు. ఈ నిర్ణయం భూమ్యాకాశములకు చెందిన దేవుని నిర్ణయం. ఈ సత్యం తప్పుకోదు, తప్పుకోదు, తప్పుకోదు. ఇస్లాం ప్రపంచంపై విజయం సాధించును. ఇన్షా అల్లాహ్. క్రైస్తవం ప్రపంచంలో కనుమరుగు అవును. నా దాడుల నుండి రక్షించుబడుటకు క్రైస్తవులకు ఎవరు సహకరించరు. దేవుని నా హస్తాల ద్వారా దానికి ఓటమిని ప్రసాదించును. లేదా మరల తల ఎత్తని విధముగా దానిని నా జీవితంలోనే త్రొక్కివేయును. లేదా నేను చల్లిన విత్తనాల వలన మొలకెత్తే వృక్షాల ముందు క్రైస్తవం ఒక మాడిపోయిన చెట్టుల మారిపోవును. ప్రపంచ నలువైపుల ఇస్లాం మరియు అహ్మదీయ్యా పతాకము ఎంతో ఉన్నత స్థానములో రెపరెపలాడుచూ కనిపించును. మరల వారిట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముస్లేహ్ మౌవూద్‌ను గూర్చి చేసిన భవిష్యవాణిని అల్లాహ్ తాలా మీ ముందు పూర్తి చేసిన సందర్భమున నేను మీకొక శుభవార్తనిస్తున్నాను. అదే విధముగా కొన్ని బాధ్యతలను కూడ మీకు అప్పగిస్తున్నాను. ఆ బాధ్యతలను మనం నేడు కూడ నెరవేర్చాలి. నేనే ముస్లేహ్ మౌవూద్‌ననే నా ప్రకటనను బలపర్చు మీరు మిమ్ములను సంస్కరించుకోవడమే ఆ మొదటి బాధ్యత. ఇస్లాం మరియు అహ్మదియ్యా విజయం, సాఫల్యం కొరకు మీ రక్తపు చివరి బొట్టును కూడ చిందించుటకు సిద్ధముగా ఉండాలి. నిశ్చయముగా మీరు సంతోషించెదరు. భవిష్యవాణి పూర్తి అయినందుకు ఆనందించాలి. దేవుడు భవిష్యవాణిని పూర్తి చేశాడని ఆనందించవచ్చు. మీకు ఖచ్చితముగా సంతోషం కలగాలని నేను కోరుకుంటున్నాను. ఎందుకనగా మీరు ఆనందించండి, ఆనందంతో ఎగిరి గంతులు వేయండని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వ్రాసారు. నేను మీకు తెల్పినట్లుగా ఈ భవిష్యవాణి తరువాత ఉషోదయమగును. కావున మీరు ఆనందిస్తుండగా నేను ఆపడం లేదు. మీరు ఆనందంతో ఎగిరి గంతులు వేస్తుండగా నేను ఆపను. నిశ్చయముగా మీరు సంతోషాలు జరుపుకోండి. ఆనందంతో పొంగిపొర్లండి. కాని ఆ సంతోషంలో, ఆ ఆనందములో మీరు మీ బాధ్యతలను మర్చిపోకూడదని నేను మీకు గుర్తుచేస్తున్నాను. అల్లాహ్ తాలా నాకు ఒక దివ్యస్వప్నంను చూపెను. అందులో నేను వెగంగా పరుగెత్తుచున్నాను. భూమి మొత్తం నా కాళ్ల క్రింద చుట్టుకుంటుంది. నేను త్వరత్వరగా పెద్దవాడినవుతానని ఆ స్థితిలోనే అల్లాహ్ తాలా నా గురించి దైవవాణిని అవతరింపజెసెను. కావున నేను ఎంతో వడివడిగా, వేగంగా ప్రగతిమైదానంలో దూసుకెళ్ళాలని నాకు రాసిపెట్టి ఉంది. కాని నాతోపాటు మీరు కూడ వేగంగా నడవవలసిన బాధ్యత

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 31- JUL, 07 AUG 2025, Issue No 31 - 32

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

మీపై కూడ ఉంది. మీ అలసత్వములను వదిలివేయుము. నా అడుగుతో అడుగులు కలుపుతూ, ప్రగతిమైదానంలో పరుగెత్తువారు ధన్యులు. అలసత్వం, నిర్లక్ష్యంతో వడివడిగా అడుగులు వేయనివారిని, మైదానంలో దూసుకెళ్ళకుండా దాంబికుల వలే వెనుకకు నడుచువారిని అల్లాహ్ కరుణించుగాకా! మరల వారిట్లనిరి. ఒకవేళ నీవు ఎదగదలచినచో, నీవు నీ బాధ్యతలను సరిగా అర్థం చేసుకున్నచో అడుగులోఅడుగు వేస్తూ, భుజానికి భుజాన్ని కలుపుతూ నాతో ముందుకు రమ్ము. అలా మనం అవిశ్వాస హృదయాలలో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకమును నాటెదము. అసత్యమును శాశ్వతముగా ప్రపంచము నుండి నామరూపాలు లేకుండా చేద్దాం రండి. ఇన్షా అల్లాహ్. అలాగే జరుగును. భూమ్యాకాశములు తప్పుకొనును గాని దేవుని మాటలు ఎన్నడు పొరబడిపోవు.

మన బాధ్యతలను నెరవేర్చు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు కల్పించుగాకా!. కేవలం ముస్లేహ్ మౌవూద్ సభలను నిర్వహించుకోవడమే గాకుండా ఇస్లాం సందేశమును ప్రపంచములో వ్యాపింపజేయు వారలము కావలెను. సభలు నిర్వహించుకున్నామని సంతోషించకుండా నిజాయితిగా వారి లక్ష్యమును నెరవేర్చుటకు ప్రయత్నించవలెను. ఏ లక్ష్యము కొరకు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింపజేసెనో ఆ లక్ష్యమును నెరవేర్చువారలము కావలెను. ఇందుకోసం వారు అనేక భవిష్యవాణులను ప్రకటించారు. ఆ భవిష్యవాణులలో ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి కూడ ఒకటి.

వారు (రజి) చేసిన పనులలో ఒక పనిని గూర్చి నేను మీకు సంక్షిప్తముగా తెలియజేస్తాను. భవిష్యవాణి పదాలలో అంతర్గత, బహిర్గత విద్యలలో ప్రావీణ్యుడగును అని గలదు. అట్టి కార్యనిర్వాహణను గూర్చి ఒక దృశ్యాన్ని నేను మీకు చూపిస్తాను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు గారి లెక్చరులు. రచనలు, ఉపన్యాసాలు, పుస్తకాలు మొ॥నవి అన్వారుల్ ఉలూమ్ పేరుతో ప్రచురించారు. అనేక సంపుటిలు ప్రచురించ బడ్డాయి. ఉర్దు చదవడం వచ్చిన వారు వాటిని తప్పక చదువాలి. కొన్ని పుస్తకాలను ఆంగ్ల భాషలో కూడ అనువదించారు. ఇప్పటి వరకు అన్వారుల్ ఉలూమ్‌కు చెందిన 26 సంపుటిలు ప్రచురించారు. ఆ 26 సంపుటిలలో పుస్తకాలు, లెక్చరులు, ఉపన్యాసాలు అన్ని కలిపి 670 వరకు గలవు. ఖుత్బాతే మహ్మూద్ పేరుతో ఇప్పటి వరకు 39 సంపుటిలు ప్రచురించారు. వాటిలో 1959వ సంవత్సరము వరకు గల జుమా ప్రసంగాలు ప్రచురించారు. ఈ సంపుటిలలో 2367 జుమా ప్రసంగాలు గలవు. తఫ్సీరే సఘీర్ 1071 పేజీలను కల్గి యున్నది. తఫ్సీరే కబీర్ 10 సంపుటిలలో గలదు. ఇందులో పవిత్ర ఖుర్ఆన్ యొక్క 59 అధ్యాయముల విశ్లేషణ గలదు. తఫ్సీరే కబీర్ యొక్క 10 సంపుటిల మొత్తం పుటలు 5907. ప్రచురించబడని విశ్లేషణ అనగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ ఖుర్ఆన్ బోధనలను రీసర్చ్ సేల్ వారు కంపోజింగ్ చేసి ఫజులే ఉమర్ ఫౌండెషన్‌కు అప్పగించారు. అవి కూడ 3094 పుటలను కల్గి ఉన్నది. ఇప్పుడు నేను రీసర్చ్ సేల్ వారిని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ గారి రచనల నుండి, ప్రసంగాల నుండి ఖుర్ఆన్ విశ్లేషణను జమా చేయమని ఆదేశించాను. వారు ఆ పనిని ప్రారంభించారు. ఇప్పటి వరకు 9000 పుటల విశ్లేషణను జమా చేశారు. ఇంకా ఆ పని కొనసాగుతూనే ఉంది. వారి చేసిన పనిలో ఇదొక చిన్న పరిశీలన. ఈ పరిశీలనను గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ తమ ఒక జుమా ప్రసంగంలో ఇలా తెల్పినారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ గారి ఆ ఉపదేశమును చదివి వినిపిస్తాను. వారిట్లనిరి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ ను గూర్చి అల్లాహ్ తాలా అతడు అంతర్గత, బహిర్గత విద్యలలో ప్రావీణ్యుడగునని తెలిపెను. ఈ విషయంను గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ గారిట్లనిరి. నేను చాలా వివరణలను జమా చేశాను. నేను దానిని ఏ ఉద్దేశంతో జమా చేశాననే విషయాన్ని ఒక అంచనా ద్వారా తెలియజేయుదును. అదేమనగా,

హుజూర్ గారి తఫ్సీర్‌లలో ఒకటి తఫ్సీరే కబీర్. అది ఎంతో విచిత్రమైన తఫ్సీర్. ఏ వ్యక్తి అయినా అందులో నుండి ఒక భాగపు తఫ్సీర్‌ను అర్థం చేసుకుంటు చదివినచో ఒకవేళ ప్రపంచంలో ఎవరైన దైవజనుడు జన్మించి కేవలం ఖుర్ఆన్ యొక్క ఈ భాగపు విశ్లేషణను సూచనలతో ప్రచురించినచో ఆ కార్యమే అతనిని ప్రపంచంలో ఒక గొప్ప వ్యక్తిని చేస్తుందని తప్పక అంగీకరించును. కాని అంతటితోనే ఆగలేదు. ఖుర్ఆన్ కరీంపై చాలా పుస్తకాలను వ్రాసారు. నా దృష్టిలో హుజూర్ ఖుర్ఆన్ కరీం తఫ్సీర్‌యే బహుశా 8 నుండి 10వే ల పేజిలలో వ్రాసారు. తఫ్సీరే కబీర్ యొక్క 11 భాగాలు కూడ అందులోనివే.

భాషా ప్రావీణ్యతపై హుజూర్ 10 పుస్తకాలను, సంచికలను రచించారు. ఆధ్యాత్మికత, ఇస్లామీయ సుగుణాలు, ఇస్లామీయ సిద్ధాంతాలపై 31 పుస్తకాలను, సంచికలను రచించారు. జీవిత చరిత్రపై 13 పుస్తకాలు, సంచికలను వ్రాసారు. చరిత్రపై 4 పుస్తకాలు, సంచికలు, ఫిక్హాపై 3 పుస్తకాలు, సంచికలు. భారతదేశ విభజనకు పూర్వము రాజకియాలపై 25 పుస్తకాలు, సంచికలు. విభజన తరువాత పాకిస్తాన్ ఏర్పడిన తరువాత రాజకియాలపై 9 పుస్తకాలు, సంచికలు. కశ్మీర్ రాజకియాలపై 15పుస్తకాలు, సంచికలు. అహ్మదియ్య తహ్రీఖ్ ప్రత్యేక సమస్యలపై 99 పుస్తకాలు, సంచికలు వ్రాసారు.

ఈ పుస్తకాలన్ని కలిపి 225 అవుతాయి. బహుశా అప్పటి వరకు పూర్తిగా సమాచారం ఇవ్వకపోవచ్చును. కాని నేను ముందుగా తెల్పినట్లు మీకు నేడు చాలా సమాచారం అందుబాటులో గలదు. మొత్తానికి మరల వారిట్లనిరి. భవిష్యవాణిలో వారు అంతర్గత, బహిర్గత విద్యలలో ప్రావీణ్యుడగును అని గలదు. వారిని పరీక్షించి చూసినచో వారిలో ప్రాపంచిక, ఆధ్యాత్మిక విద్యలు మనకు కనిపించును. ఆశ్చర్యకరమైన విషయమేమనగా వారు (రజి) ఎప్పుడు పుస్తకాన్ని గాని సంచికను గాని రచించినచో ఇంతకన్న మంచిగా మరెవరు వ్రాయలేరని పొడుగేవారు. రాజకీయంగా వారు నాయకత్వం వహించినప్పుడు, రాజకీయంలో నాయకత్వ సలహాలు ఇచ్చినప్పుడు పెద్ద పెద్ద శత్రువులు కూడ వారి అసాధారణమైన సలహాలను అంగీకరించక తప్పలేదు. మొత్తానికి హుజూర్ గారు అంతర్గత, బహిర్గత విద్యలలో ప్రావీణ్యుడగునును గూర్చి ఒక పెద్ద చిట్టానే గలదు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ గారు ఇలా తెల్పిరి. ఆ వివరణలో వెయ్యి వంతుకూడ నేను ప్రస్తావించలేదు. నేను కేవలం ఒక అంచనాను మీకు తెలియజేశాను. ఇంతటితోనే నేను ముగిస్తున్నాను. వారిపై అల్లాహ్ తాలా వేలాది వేల దయానుగ్రహాలుందును గాకా! అల్లాహ్ తాలా ఎల్లప్పుడు వారి స్థాయిని పెంచుగాకా! మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంగారి ఆ కుమారుడి వలే ఇస్లాం వ్యాప్తి బాధను తమ మనస్సులో కల్గించుకోవలెను. ఇస్లాం సేవకై ఎల్లప్పుడు స్థిదముగా ఉండవలెను. ధార్మిక సేవ చేయువారిలో మనం కూడ పరిగణింపబడవలెను. అంతేగాని హజ్రత్ముస్లేహ్ మౌవూద్ తెల్పినట్లుగా వీరిలో మాత్రం పరిగణించబడకూడు.

మీ సమయంలో ఈ పరంపరకు చెడ్డపేరు రాకూడదు.

ఈ పరంపరకు చెడ్డ పేరు తెచ్చువారము కాకుండా అల్లాహ్ మనలను చూడుగాకా! సేవలో ఇంకా ముందుకు వెళ్ళువారము కావలెను.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz